నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
గురువారం | జూన్ 06, 2024 | www.navatelangana.com

రైతులకు బిల్లులు ఇవ్వకుంటే చర్యలు : ఏవో రాధ


రికార్డులను తనిఖీ చేస్తున్న ఏవో

నవతెలంగాణ-భిక్కనూర్

విత్తన విక్రయదారులు రైతులకు విత్తనాలు విక్రయిస్తున్న సమయంలో బిల్లులు తప్పకుండా ఇవ్వాలని విత్తన దుకాణదారుల యజమానులకు ఏవో రాధా సూచించారు. బుధవారం మండలంలో గల విత్తన దుకాణాల్లో రికార్డులను పరిశీలించారు. విత్తనాలు విక్రయించిన తర్వాత ప్రతిరోజు ఎవరికి విత్తనాలు విక్రయించారో రికార్డుల్లో నమోదు చేయాలని, విత్తనాలు కొనుగోలు చేసిన రైతు సంతకాలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే ప్రతి సొసైటీ కార్యాలయం వద్ద విత్తనాలు కొనుగోలు సమయంలో రైతులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ఫ్లెక్సీని ఏర్పాటు చేయించారు. ఈ కార్యక్రమంలో తిప్పాపూర్ సొసైటీ సీఈవో శ్రీనివాస్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన జుక్కల్ ఎమ్మెల్యే


సీఎంను కలిసిన ఎమ్మెల్యే, సురేష్ షెట్కార్

నవతెలంగాణ-మద్నూర్

జహీరాబాద్ ఎంపీగా గెలుపొందిన సురేష్ షెట్కార్, జుక్కల్ ఎమ్మెల్యే తోటలక్ష్మీకాంతారావు గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యే, సురేష్ షెట్కార్ గెలుపులో కీలక పాత్ర పోషించినందుకు ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. రెండు సార్లు వరుసగా బీఆర్ఎస్ పార్టీ నుంచి జహీరాబాద్ ఎంపీగా పనిచేసి, ఈసారి బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన బీబీ పాటిల్ సొంత నియోజకవర్గమైన జుక్కల్‌లో అలాగే బీబీ పాటిల్ సొంత ఊరిలో కూడా కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ ఓట్లు రావడంతో కాంగ్రెస్ పార్టీ పట్ల ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు చిత్తశుద్ధి.. సురేష్ షెట్కార్ గెలుపు కోసం తాను చేసిన కృషిని గురించి తెలుసుకొని ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ పెద్దలు జుక్కల్ ఎమ్మెల్యేను అభినందించారు.

జోలపాటకూ నోచుకోలే

- బిడ్డకు జన్మనిచ్చి తల్లిమృతి
- ముగ్గురు పిల్లల ఆలనా పాలనా చూస్తున్న తండ్రి
- ఆర్థికంగా ఆదుకోవాలని వేడుకోలు


రజిత(ఫైల్)


ఏడురోజుల పసికందు

నవతెలంగాణ-వర్ని

పిల్లల ఆలనా పాలనా చూసేది తల్లి మాత్రమే. కానీ ఆ తల్లే తనను కన్న బిడ్డకు జోల పాట కూడా పాడకుండానే దూరమైంది. ఇటీవలే ఓ వ్యాధి బారిన పడిన తల్లి.. తన బిడ్డకు జన్మనిచ్చి మృతిచెందింది. దీంతో ఏడు రోజుల చిన్నారితో పాటు ఇంతకుమునుపే జన్మనిచ్చిన మరో ఇద్దరు పిల్లలకూ ఆ తల్లి దూరమవడంతో ఆ ముగ్గురు పిల్లలూ వెక్కివెక్కి ఏడుస్తున్నారు. ఆ ముగ్గురు పిల్లల తండ్రే అన్నీ తానై చూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అతను కూలీ చేస్తేనే కుటుంబం గడిచేది. ఏడు నెలల పసికందుతో పాటు మరో ఇద్దరు పిల్లలను చూసుకోవడం కష్టతరంగా మారడంతో ఆ తండ్రి దాతల సాయం కోరుతున్నాడు. దాతలు తనను ఆర్థికంగా ఆదుకోవాలని వేడుకుంటున్నాడు.

చందూర్ మండలం ఘన్‌పూర్ గ్రామానికి చెందిన గంగడోళ్ల భాస్కర్, రజిత(26) దంపతులకు బాబు (7), పాప (6) ఉన్నారు. అలాగే ఇటీవలే రజిత మూడో కాన్పులో మరో పాపకు జన్మనిచ్చింది. ఈ క్రమంలో రజితకు నిమోనియా వ్యాధి సోకడంతో సోమవారం రాత్రి మృతిచెందగా.. మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. బిడ్డ పుట్టి వారం గడవకముందే తల్లి మృతిచెందడంతో ఆ కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తల్లిని కోల్పోయిన 7రోజుల చిన్నారితో పాటు.. మరో ఇద్దరు పిల్లలు తమ తల్లి కోసం వెక్కివెక్కి ఏడుస్తున్నారు. ఈ క్రమంలో తండ్రి భాస్కరే ఆ పిల్లల ఆలనా పాలనా చూడాలి. ఓ వైపు భార్య మృతిచెందడంతో తీవ్ర వేదనలో ఉన్న భాస్కర్ కూలీ పనిచేస్తేనే పూట గడిచేది. పిల్లల పోషణకు దాతలు ముందుకొచ్చి ఆదుకోవాలని వేడుకుంటున్నాడు. ప్రభుత్వం సైతం తనను ఆదుకోవాలని కోరుతున్నాడు.

ఆలయ శిఖరం ధ్వంసం


ఈదురు గాలులకు వంగిన శిఖరం

నవతెలంగాణ-పోతంగల్

ఆలయ శిఖరం ధ్వంసమైంది. ఈఘటన మండల కేంద్రంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి.. మండల కేంద్రంలోని పాత పోతంగల్‌లో మంగళవారం రాత్రి వీచిన ఈదురు గాలులకు భూలక్ష్మమ్మ గుడి శిఖరం ధ్వంసమైంది.

నేటి నుంచి బడిబాట

- నేటి నుంచి 19 వరకు..
- పండుగలా నిర్వహించాలని ప్రభుత్వ ఆదేశాలు
- పాఠశాలలో వేధిస్తోన్న టీచర్ల కొరత

జూన్ 12వ తేదీ నుంచి పాఠశాలలు పున:ప్రారంభం కానుండడంతో ప్రభుత్వం నేటి నుంచి అనగా జూన్ 06వ తేదీ నుంచి 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమం చేపట్టడానికి కార్యక్రమాల షెడ్యూల్‌ను విడుదల చేసింది.



నవతెలంగాణ-బోధన్

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట నమోదు డ్రైవ్‌పై చర్చించేందుకు గ్రామస్థాయిలో గ్రామ మహిళ సంఘాల సమావేశం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తీసుకోవలసిన చర్యలపై చర్చించడం, ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట సందర్భంగా గ్రామంలోని బడి వయస్సు పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పిస్తానని ప్రతిజ్ఞ చేయడం, అన్ని స్వయం సహాయక బందాలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులతో కలిసి ప్రొఫెసర్ జయశంకర్ బడి బాటపై అవగాహన ర్యాలీని నిర్వహించాలి. పాఠశాలల్లో చేర్పించడానికి గ్రామంలోని పాఠశాల వయస్సున్న పిల్లల ఇంటిని సందర్శించాలి.

పాఠశాలకు వెళ్లే పిల్లల జాబితాను సిద్ధం చేసి, తదనుగుణంగా విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్‌ను నిర్వహించాలి. బడి వయస్సు పిల్లలను పాఠశాలల్లో చేర్పించడం కోసం ఇంటింటికి ప్రచారం చేయాలి. అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి బడి వయస్సు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా తల్లిదండ్రులను ప్రోత్సహించాలి. తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం ద్వారా ప్రభుత్వం అందించే ప్రయోజనాలు, వారి చదువు కొనసాగింపు కోసం ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలపై బ్రోచర్లు, కరపత్రాలు, మొదలైన వాటిని ఉపయోగించడం ద్వారా తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి. గ్రామంలో బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి వారిని పాఠశాలల్లో చేర్పించాలి. ప్రత్యేక విద్య అవసరమయ్యే పిల్లలను గుర్తించి వారిని సమీపంలోని భవిత కేంద్రం/ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ సెంటర్‌లో చేర్పించాలి. భవిత సెంటర్లో వారు పొందే ప్రయోజనాల గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశం కోసం గుర్తించబడిన పిల్లలకు అడ్మిషన్ ఫారం అందించాలి. విద్యార్థి తల్లిదండ్రులకు మొక్కను ఇచ్చి స్వాగతం పలకాలి. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం కింద జరిగిన పురోగతిపై చర్చించేందుకు గ్రామ సభ నిర్వహించాలి.

ఇంకా పాఠశాలల్లో నమోదు చేసుకోని పాఠశాల వయస్సులో మిగిలిపోయిన పిల్లలను గుర్తించాలి. వారిని 12.06.2024 నాటికి పాఠశాలల్లో నమోదు చేయించాలి. ప్రొఫెసర్ జయశంకర్ బడి బాటను అనుసరించి పాఠశాలల్లో అన్ని పాఠశాల వయస్సును నమోదు చేయడానికి కార్యక్రమాలు నిర్వహించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి వత్తిలో స్థిరపడి, ఎంసెట్‌లో మంచి ర్యాంకు పొందిన బాలికలు, క్రీడలు/ఇతర కార్యకలాపాల్లో ప్రతిభ చూపిన వారిని సత్కరించాలి. పాఠశాలల్లో బాలికల విద్య కోసం అందించిన ప్రత్యేక సౌకర్యాలను వివరించాలి (ఆత్మ రక్షణ కార్యక్రమం, జీవన నైపుణ్యాలు, ప్రత్యేక అవసరాలు గల బాలికలకు స్టైపెండ్ మొదలైనవి).

బహిష్టు పరిశుభ్రత, బాలికల హక్కులు, వారి రక్షణ చట్టాలపై బాలిక విద్యార్థులతో చర్చించాలి. బాలికల విద్య ప్రాముఖ్యతపై సందేశాలు ఇవ్వడానికి మహిళా అధికారులను ఆహ్వానించాలి. తరగతి గదుల డిజిటలైజేషన్‌పై అవగాహన, చెట్ల పెంపకం దినోత్సవంపై అవగాహన కల్పించాలి. పాఠశాలలో చెట్ల పెంపకానికి స్థలాన్ని ఎంపిక చేసి, పిల్లలను తరగతుల వారీగా కొన్ని మొక్కలు నాటించాలి. పిల్లలు ఏడాది పొడవునా ఈ మొక్కలను సంరక్షించేలా అవగాహన కల్పించాలి.

విద్యార్థుల సమగ్ర వికాసానికి పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టడంపై తల్లిదండ్రులు, సమాజానికి అవగాహన కల్పించాలి. ఇంటింటా చందువుల పంట యాప్. ఆంగ్ల మాధ్యమంలో విద్యార్థుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న ద్విభాషా పాఠ్యపుస్తకాల వివరాలను వివరించాలి. ఉపాధ్యాయులను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇంగ్లీష మీడియం శిక్షణ కార్యక్రమాల వివరాలను తెలియజేయాలి. అన్ని తరగతుల విద్యార్థులందరినీ పాల్గొనేలా వివిధ క్రీడా కార్యక్రమాలను నిర్వహించాలి. కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్, ఫుట్‌బాల్ క్రీడా కార్యకలాపాలపై ఇంటర్-క్లాస్ పోటీలను నిర్వహించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకు ఐఐఐటీ బాసరలో అడ్మిషన్లపై అవగాహన కల్పించాలి. సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం పండుగలా జరుపుకోవాలి. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట, విద్య ప్రాముఖ్యతను తెలిపే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలి. పాఠశాల విద్యార్థులకు విద్య ప్రాముఖ్యత, ప్రభుత్వం అందించే సౌకర్యాలు మొదలైన వాటిపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలి. ఎలాంటి హోంవర్క్ లేకుండా డ్రాయింగ్, డ్రామాటైజేషన్, లైబ్రరీ పుస్తకాలు చదవడం మొదలైన కార్యాచరణ-ఆధారిత ప్రోగ్రామ్‌లు చేపట్టాలి. సమగ్ర విద్యా దినోత్సవం, బాలికా-శిశు విద్యా దినోత్సవం నిర్వహించాలి. ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి, వారిని పాఠశాలలు/భవిత కేంద్రాలలో చేర్పించాలి. ఆవాస ప్రాంతంలో బాల కార్మికులు లేకుండా చూడాలి. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు తరగతి గదిలో, పాఠశాలలో చేరికలను మెరుగుపరచడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలపై అవగాహన కల్పించాలి. పాఠ్యపుస్తకాలు, వర్క్‌బుక్‌లు, నోట్‌బుక్‌లు, యూనిఫాంలు మొదలైన వాటిని పంపిణీ చేయాలి.

ఖాళీల భర్తీ ఏదీ..?

ప్రభుత్వం బడిబాట కార్యక్రమాన్ని ఒక పండుగలా నిర్వహించాలని కార్యాచరణ రూపొందించింది. ఇంతవరకు బాగానే ఉన్నా.. పాఠశాలల్లో ఖాళీల కొరత వేధిస్తోంది. ప్రభుత్వం టీచర్ల భర్తీని పట్టించుకోకుండానే ఈ విద్యా సంవత్సరం కూడా విద్యార్థులకు సబ్జెక్టు టీచర్లు లేకుండానే విద్య బోధన జరుగుతుందేమోనని విద్యార్థి సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కావున ప్రభుత్వం పాఠశాలలు ప్రారంభించిన వెంటనే ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

లూజ్ విత్తనాలు కొనుగోలు చేయొద్దు

- జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి



విత్తనా దుకాణాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్/నిజాంసాగర్

లూజ్ విత్తనాలు కొనుగోలు చేయొద్దని జిల్లా వ్యవసాయాధికారి భాగ్యలక్ష్మి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విత్తన డీలర్ల దుకాణాలను జిల్లా వ్యవసాయాధికారి పరిశీలించారు. విత్తన స్టాక్ రిజిస్టర్లు, విత్తన కొనుగోలు, అమ్మకాల, బిల్‌బుక్‌లను తనిఖీ చేశారు. అనంతరం జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. రైతులు లూజ్ విత్తనాలు కొనుగోలు చేయవద్దని అన్నారు. డీలర్ల దగ్గరనే విత్తన ప్యాకెట్లు కొనుగోలు చేయాలని, డీలర్లు రైతులకు విత్తన రసీదు, విత్తన రిజిస్ట్రేషన్ ఇవ్వాలన్నారు. వ్యవసాయ శాఖ నుంచి పంపిన పట్టికను బోర్డుపై ఉంచాలన్నారు. రోజువాడే అప్డేట్ డీలర్లు బోర్డుపై ప్రదర్శించాలని సూచించారు. విత్తన కొనుగోలుపై రైతులకు గ్రామపంచాయతీ పరిధిలో సలహాలు, సూచనలు అందించాలని తెలిపారు. కొనుగోలుపై రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రస్తుత వానాకాలం పంటల సాగుకు అవసరమైన విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు సరైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. పగిలిన ప్యాకెట్లు డబ్బాల్లో ఉన్న విత్తనాలను కొనుగోలు చేయవద్దని సూచించారు. గడువు దాటిన విత్తనాలను ఎట్టి పరిస్థితుల్లో కొనవద్దని తెలిపారు. కొనుగోలు చేసిన విత్తన ప్యాకెట్ సంచి డబ్బాలపై సీలు ఉందా లేదా అని సరిచూసుకోవాలన్నారు. రసీదును పంట కాలం పూర్తయ్యేవరకు భద్రంగా దాచుకోవాలని తెలిపారు. ఆమెతోపాటు ఏవో నదిముద్దీన్ ఉన్నారు.

నిజాంసాగర్ : నాణ్యతలేని కల్తీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి అన్నారు. మండల కేంద్రంలోని పలు విత్తన, ఎరువుల దుకాణాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విత్తన నిల్వలు, నిల్వ పట్టికలు, నిల్వ రిజిస్టర్లు పరిశీలించినట్టు ఆమె తెలిపారు. రైతుల వారిగా అమ్మిన విత్తనాల వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్‌లో నమోదు చేసుకోవాలని ఆమె దుకాణదారులను ఆదేశించారు. నాణ్యత లేకుండా కల్తీ విత్తనాలు ఎవరైనా అమ్మితే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అమర్ ప్రసాద్, వ్యవసాయ విస్తరణ అధికారులు స్వర్ణలత, మధుసూదన్, గ్రీష్మ రేణుక తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి గెలుపుపట్ల హర్షం


సీహెచ్‌వి హన్మంతరావు

నవతెలంగాణ-బోధన్

ఆంధ్రప్రదేశ్ ఎన్నికలలో తెలుగుదేశం ఆధ్వర్యంలోని కూటమి అఖండ విజయం సాధించడం పట్ల తెలుగుదేశం పార్టీ నిజామాబాద్ జిల్లా శాఖ హర్షం వ్యక్తం చేసినట్లు తెలుగుదేశం పార్టీ నిజామాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి, న్యాయవాది సీహెచ్‌వి హన్మంతరావు బుధవారం తెలిపారు. తెలుగుదేశం పార్టీ కూటమి శాసనసభ్యులు, పార్లమెంట్ సభ్యులు అధిక సంఖ్యలో గెలవటం కోసం కృషిచేసిన టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు, గెలిచిన శాసనసభ్యులకు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. తెలుగు రాష్ట్రాల అభివద్ధిలో ముఖ్యపాత్ర వహించిన చంద్రబాబు నాయుడు సేవలను జాతీయ స్థాయిలో ఉపయోగించుకోవాలని ఎన్డీఏ కూటమికి ఆయన సూచించారు. నాల్గో పర్యాయం ముఖ్యమంత్రి పదవిని చేపట్టనున్న చంద్రబాబు నాయుడుకి నిజామాబాద్ జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల తరపున అభినందనలు తెలిపారు. గత 5సంవత్సరాలుగా పతనావసస్థలో ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను అభివద్ధి పథంలో తీసుకొని రావడంతో పాటు ప్రజల స్థితిగతులను మెరుగుపర్చడం, నిరుద్యోగ సమస్యలు తీర్చడంతో పాటు సంపదను సష్టించడం, అభివద్ధి చేయడం, కేవలం చంద్రబాబు నాయుడుకే సాధ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. చంద్రబాబు నాయుడుతో పాటు, నారా లోకేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొలిట్ బ్యూరో సభ్యుల కృషి, కూటమి మిత్రపక్షాల సహకారంతో ఈ గెలుపునకు తోడ్పడ్డాయని ఆయన అన్నారు. తెలంగాణ ప్రాంతంలో తెలుగుదేశం సంస్థాగతంగా బలపడడానికి ఇది సరైన సమయమని, ఆ దిశలో ఆలోచించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణా తెలుగుదేశం పార్టీ సామాన్య కార్యకర్తల అభిమానం ఎల్లప్పుడూ పార్టీ పైన, అధినేత చంద్రబాబు పైన అధికంగా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.

అగస్త్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ


అగస్త్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో అగస్త్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆర్ట్స్, క్రాఫ్ట్ ఎడ్యుకేషన్, సాంకేతిక విద్యపై శిక్షణ ఇచ్చినట్టు ఫౌండేషన్ నిర్వాహకురాలు వాణి తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో విద్యార్థులు పేపర్, అట్టముక్కలతో వివిధ రకాల నమూనాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. శిక్షణ కార్యక్రమం ఈ నెల 12వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఆసక్తిగల విద్యార్థులు శిక్షణ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు.

వేలిముద్ర వేసేవారికి అకౌంట్ ఇస్తలే

- సంతకం చేస్తేనే ఖాతా ఇస్తామని వెల్లడి
- భిక్కనూర్ ఎస్‌బీఐ అధికారుల తీరు



నవతెలంగాణ-భిక్కనూర్

వేలిముద్ర వేసేవారికి తమ బ్యాంకులో బ్యాంక్ ఖాతా ఇవ్వబోమని భిక్కనూర్ పట్టణంలోని ఎస్‌బీఐ బ్యాంక్ అధికారులు తెలిపారు. దీంతో ఓ బాధితుడు కంగుతిన్నాడు. బాధితుడి వివరాల ప్రకారం.. మండలంలోని తిప్పాపూర్ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తనకు పీఎఫ్ కొరకు ఎస్‌బీఐ బ్యాంక్ అకౌంట్ అవసరం ఉండటంతో ఖాతా తీసేందుకు బ్యాంకుకు వెళ్లాడు. దీంతో అక్కడున్న అధికారులు సంతకం చేసిన వారికి మాత్రమే బ్యాంక్ ఖాతా ఇస్తామని.. వేలిముద్ర వేసేవారికి ఖాతా ఇవ్వబోమని తెలిపారు. దీంతో అధికారుల తీరుకు ఆ వ్యక్తి ఆశ్చర్యానికి గురై.. బ్యాంకు నుంచి వెనుదిరిగాడు. ఎక్కడా లేని కొత్త రూల్స్ ఎస్‌బీఐ బ్యాంకులోనే ఏంటని ప్రశ్నిస్తే దగ్గరలోని ఎస్‌బీఐ సర్వీస్ పాయింట్‌కు వెళ్లి ఖాతా తీసుకోండని నిర్లక్ష్యంగా సమాధానం చెప్పారు. దీంతో బ్యాంకు అధికారులతో వాదించలేక సదరు బాధితుడు దగ్గరలోని మరో బ్యాంకుకు వెళ్లి ఖాతాను తీశారు. ఈ విషయమై జిల్లా ఎస్‌బీఐ అధికారులకు ఫిర్యాదు చేస్తానని బాధితుడు తెలిపారు. వాస్తవానికి చదువుకున్న వారికి, చదువు లేని వారికి బ్యాంక్ ఖాతా ఇవ్వాల్సి ఉన్నా.. ఎస్‌బీఐ బ్యాంకు అధికారులు ఖాతాదారులపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, బ్యాంక్ అధికారులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఈదురుగాలులు, వాన బీభత్సం

- నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు, చెట్లు
- లేచిపోయిన ఇంటి పైకప్పులు
- విద్యుత్‌షాక్‌తో మూడు మేకలు మృత్యువాత


ఈదురు గాలులకు నేలకొరిగిన విద్యుత్ స్థంబం


ఈదురు గాలులకు లేచిపోయిన రేకులు


విద్యుదాఘాతంతో మృతి చెందిన మేకలు

నవతెలంగాణ-లింగంపేట

లింగంపేట్ మండలంలోని ఆయా గ్రామాల్లో ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. దీంతో విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. చెట్లు కూలిపోయాయి. విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. మండలంలోని జల్దిపల్లి గ్రామంలో పలువురి నివాస గహాల రేకుల షెడ్లు, పైకప్పులు లేచిపోయాయి. పోల్కంపేట్ గ్రామంలో ఈదురుగాలులతో కూడిన వర్షం కారణంగా వెంకట్రాంరెడ్డి ఇంటి సమీపంలో వేపచెట్టు విరిగిపడింది. సమీపంలోని రెండు విద్యుత్ స్తంభాలు నేలకూలాయి. దీంతో త్రుటిలో విద్యుత్ ప్రమాదం తప్పింది. మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన గొడ్డన్న హనుమంతు రోజువారిగా తన మేకలను మేత కోసం గ్రామ సమీపంలోని పంట పొలాలకు తీసుకెళ్లగా.. ఈదురుగాలులకు విద్యుత్ స్తంభాలు నేలకొరిగి.. విద్యుత్ తీగలు కిందపడటంతో మేత కోసం వెళ్లిన మేకలు విద్యుత్ తీగలకు తగిలి అక్కడికక్కడే మూడు మేకలు మతి చెందాయి. అలాగే మండలంలోని రాంపల్లి, కన్నాపూర్, ఐలాపూర్, శెట్టిపల్లి గ్రామాలలో చెట్లు నేలకొరిగాయి.

ఎల్‌ఓసి అందజేత

నవతెలంగాణ-ఆర్మూర్

మాక్లూర్ మండలం అమ్రాద్ గ్రామ వాసి బొర్ర శేగొందం అనారోగ్యం కారణంగా నిమ్స్ ఆసుపత్రిలో చేరారు. చికిత్స నిమిత్తం బుధవారం నియోజకవర్గ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ రెడ్డి ఎల్ఓసి అందజేశారు. ప్రత్యేక చొరవ తీసుకుని రూ.2లక్షల50వేల ఎల్ఓసి ఇప్పించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ రెడ్డికి వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.


చికిత్స పొందుతున్న బాధితుడు

దేశాభివృద్ధికి ఎన్నారైల తోడ్పాటు అవసరం

- ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి అమెరికా పర్యటనలో భాగంగా బుధవారం ఎన్నారైలతో డల్లాస్‌లో శ్రీ వెంకట సత్యనారాయణ స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారితో సమావేశంలో పాల్గొని నియోజకవర్గ అభివృద్ధి, దేశ అభివృద్ధికి ఎన్నారైల తోడ్పాటు అవసరం అని అన్నారు. ప్రభుత్వం పెట్టుబడులకు ప్రోత్సాహకాలు ఇస్తుందని, రైతులకు సంబంధించిన ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెడితే అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తామని తెలిపారు.


పూజలు చేస్తున్న ఎమ్మెల్యే, ఎన్నారైలు

పర్యావరణ కాలుష్యంతోనే వ్యాధులు



నిజామాబాద్‌సిటీ : మాట్లాడుతున్న తుకారాం రాథోడ్


భీంగల్ రూరల్ : ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, కూలీలు

- పర్యావరణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవం స్థానిక పట్టణంలోని దుబ్బా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ర్యాలీ, అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించి వీధుల గుండా తిరుగుతూ పర్యావరణ కాలుష్యం వల్ల కలిగే అనర్థాలపై "మనభూమి మన భవిష్యత్తు", "పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు" లాంటి నినాదాలు చేస్తూ మళ్లీ తిరిగి యుపిఎస్సి దుబ్బకు చేరుకొని అవగాహన సదస్సును నిర్వహించారు. పర్యావరణ కాలుష్యంతో శ్వాస కోశ వ్యాధులు, ఆస్తమా, బ్రాంకైటీస్, ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్, క్యాన్సర్ లాంటి వ్యాధుల విజృంభిస్తాయన్నారు. వాటి నివారణకు ప్రతి ఒక్కరు చెట్లను నాటుతూ ప్లాస్టిక్ వ్యర్థాలను నివారించినప్పుడే స్వచ్ఛమైన గాలి అంది ఆరోగ్యవంతులుగా మారతారన్నారు. ఉష్ణోగ్రత పెరగడం వల్ల దోమల విజృంభణ జరిగి మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా మెదడువాపు, ఫైలేరియా లాంటి వ్యాధులు కూడా ప్రబలె అవకాశం ఎక్కువగా ఉందన్నారు. కావున ఎక్కడికక్కడ నీటి నిల్వలను తొలగిస్తూ దోమల వ్యాప్తిని అరికట్టాలని వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ ఎపిడమాల జస్ట్ డాక్టర్ వెంకటేష్, జిల్లా ఆరోగ్య విద్య బోధకులు ఘన్పూర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ మలేరియా అధికారి సలీం, ఆరోగ్య విస్తరణ అధికారులు వెంకట్ రవి ,నాగరాజు, స్వామి శ్రీనివాస్ గంగాధర్, శ్రీధర్, మలేరియా సిబ్బంది ఏఎన్ఎమ్స్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్మూర్ : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ ఆవరణలో పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. పర్యావరణాన్ని కాపాడాలంటే మొక్కలను పెంచడం, అన్ని రకాల జీవజాతులను రక్షించడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పర్యావరణ రక్షణ కొరకు ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాయిరాం, ఎంపీఓ శ్రీనివాస్, ఏపీవో సురేష్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ ప్రశాంత్, సాంకేతిక సహాయకులు నరేష్, రాము, భరత్, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల మహిళ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో..

పర్యావరణంపై అవగాహన పెరిగేలా ప్రధాన కూడళ్లలో నినాదాలు చేస్తూ, పాటలు పాడుతూ, మానవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జి ధనవేణి మాట్లాడుతూ భూమి పునరుద్ధరణ ఎడారీకరణను ఆపడం పచ్చదనాన్ని పెంపొందించేలా పలు విషయాలపై అవగాహన కల్పించారు. వైస్ ప్రిన్సిపాల్ శరణ్య, కళాశాల అధ్యాపక బృందం విద్యార్థినిలు పాల్గొన్నారు..

భీంగల్ రూరల్: ప్రతివ్యక్తి రెండు మొక్కలు నాటాలని ఎంపీడీవో సంతోష్‌కుమార్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పచ్చదనం పరిశుభ్రత వారోత్సవాల్లో భాగంగా ఈనెల 12వరకు భీంగల్ మండలంలోని సికింద్రాపూర్ గ్రామంలో అమృత సరోవర్ సైట్‌ను సందర్శించి మొక్కలు నాటారు. సిబ్బందికి ఇంకుడు గుంతల నిర్మాణం, మొక్కల పెంపకం, వర్మీ కంపోస్టు తయారీ, ప్లాస్టిక్ వ్యర్థాల నిరోధంపై అవగాహన కల్పించారు. ఈ వారోత్సవాల్లో భాగంగా పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, క్రీడా ప్రాంగణాలు, స్కూళ్లు అంగన్వాడీ కేంద్రాలు, అన్ని కమ్యూనిటీ స్థలాలు, పబ్లిక్ స్థలాలు, వీధుల్లో క్లీనింగ్ కార్యక్రమాలు చేపట్టాలని మండలంలోని పంచాయతీ కార్యదర్శులకు, ఉపాధి హామీ సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో జీ నరసయ్య ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

డిచ్‌పల్లి: పర్యావరణ పరిరక్షణ కు ప్రతి ఒక్కరము కలిసికట్టుగా కృషి చేయాలని సీఎం ఎఫ్ఐ ఏవో నిజామాబాద్ రవికుమార్ అన్నారు. బుధవారం డిచ్ పల్లి మండల కేంద్రంలోని ఘన్‌పూర్ శివారులోని ఆర్ఎస్ఈటిఐ సాంకేతిక శిక్షణ కేంద్రం ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ దినోత్సవం కార్యక్రమానికి రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పర్యవరణానికి హాని చేయవద్దని, నీటిని, ఇంధనాలను పొదుపుగా వాడుకోవాలని, యువత అనుకుంటే సాధించలేనిది ఏదీ లేదని అన్నారు. అంతకంటే ముందు విద్యార్థులతో కలిసి ఎస్బిఐ ఆర్ఎస్ఈటిఏ నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. పర్యావరణానికి సంబంధించిన నినాదాలు చేస్తూ దీన్ని కాపాడవలసిన బాధ్యత అందరికీపై ఉందని చెప్పారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ సుంకం శ్రీనివాస్, భాగ్యలక్ష్మి, రామకృష్ణ, నవీన్, రంజిత్, లక్ష్మణ్, రాజశేఖర్, రవితోపాటు ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ శిక్షకులు పాల్గొన్నారు.

ఆర్మూర్: పర్యావరణాన్ని రక్షించటం ప్రతి ఒక్కరి బాధ్యత అని రోటరీ క్లబ్ అధ్యక్షులు గోపి కృష్ణ పట్వారి అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ కాంతి హైస్కూల్ మైదానంలో బుధవారం ముఖ్య అతిథి డాక్టర్ నరేష్ కుమార్ చేతుల మీదుగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డాక్టర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతిఒక్కరూ ఇంటి ఆవరణలో మొక్కలు నాటి గ్రీన్ చాలెంజ్ తెలియజేయాలని, పర్యావరణాన్ని రక్షించడం అందరి బాధ్యత అని అన్నారు. కార్యక్రమంలో పిడిజి హన్మంతురెడ్డి, ప్రాజెక్ట్ చైర్మన్ కాంతి గంగారెడ్డి, కార్యదర్శి పట్వారీ తులసి, కోశాధికారి లక్ష్మీనారాయణ , పద్మ మురళి, విజయ సారథి, చరణ్ రెడ్డి, పుష్కర్ రావు, చెలిమెల రాజేందర్, రాజేందర్ రెడ్డి, ఆనంద్, వినాయక్, రామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండ: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని బస్సాపూర్ గ్రామంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, ఏపీవో ఇందిర, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

మోపాల్: మండలంలోని బాడ్సి గ్రామ పంచాయతీలో పర్యావరణ దినోత్సవం సందర్భంగా అమృత్ సరోవర్ స్థలంలో ఎంపీడీవో లింగం నాయక్ ప్రతిజ్ఞ చేయించి తర్వాత మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా ఉపాధి హామీ కూలీల సహాయంతో వాటిని సక్రమంగా పెంచే విధంగా చేస్తామని ఆయన తెలిపారు.

కమ్మర్‌పల్లి : మొక్కలు నాటి సంరక్షించడం ద్వారా పర్యావరణాన్ని కాపాడాలని ఎంపీడీవో చింత రాజ శ్రీనివాస్ అన్నారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ఉప్లూర్ గ్రామ పరిధిలోని నక్కలోడి కుంట సమీపంలోని అమృత్ సరోవర్ పాయింట్ వద్ద జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన ప్రాణవాయును అందించాలంటే పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించే బాధ్యతలను తీసుకోవాలన్నారు. ప్రస్తుతం మనము నాటి సంరక్షించే మొక్కలే వృక్షాలై భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన ప్రాణవాయువు అందించేందుకు ఎంతగానో దోహదపడతాయన్నారు. అనంతరం మొక్కలు నాటి, సంరక్షించి పర్యావరణాన్ని కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో విద్యానంద్, టెక్నికల్ అసిస్టెంట్ మంజు రాణి, పంచాయతీ కార్యదర్శి నరేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ అశ్వపతి, ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.


ఆర్మూర్‌లో..


మోపాల్ :మొక్కలు నాటుతున్న అధికారులు


డిచ్‌పల్లిలో..


కమ్మర్‌పల్లిలో..

టిడిపి అఖండ విజయంతో ఆనందోత్సావాలు


ఆలయంలో 101 కొబ్బరికాయలు కొట్టిన నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలుగుదేశం పార్టీ అఖండ విజయం పురస్కరించుకొని మాధవ నగర్ సాయిబాబా గుడిలో బుధవారం నిజామాబాద్ టిడిపి నాయకుల ఆధ్వర్యంలో 101 కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమం బొబ్బ నరసింహ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కమ్మ సంఘం నాయకులు, ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ నిజామాబాద్ అర్బన్ అధ్యక్షులు అంబిక సత్యనారాయణ ఆధ్వర్యంలో దుబ్బ పెద్దమ్మ గుడిలో 101 కొబ్బరికాయలు కొట్టి ఆంధ్ర రాష్ట్రానికి సరైన నాయకుడు వచ్చాడని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఇంచార్జ్ వినోద్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు రేంజర్ల సురేష్ , శంకర్ ముదిరాజ్, లవంగ రాజు, ఫిరోజ్ ఖాన్, రవి కుమార్ పాటిల్, రఫత్, మల్లారెడ్డి, రాజేష్, తరుణ్, స్వామి, గంగినే రాజేశ్వర్, అశోక్, రమణ, విష్ణు, బాలాజీ గౌడ్, శ్యామ్, సాయిలు, రమేష్, నాగరాజు, లక్ష్మీ యాదవ్, చెన్నమ్మ, విజయ లక్ష్మీ షబ్బీర్, ఎన్టీఆర్ అభిమానులు వెంకటేశ్వరరావు, నిమ్మగడ్డ తరుణ్, కోటి, నాగేశ్వరరావు, మండవ రామకృష్ణ, నిమ్మగడ్డ శివాజీ, శ్యామ్, వాసు తదితరులు పాల్గొన్నారు.

సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న వైద్యులు

నవతెలంగాణ-ముప్కాల్

మమత నర్సింగ్ హెూం' ముప్కాల్ 44వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా స్థాయి సర్కిల్ క్రికెట్ టోర్నమెంట్‌ను స్థానిక ఆసుపత్రి వైద్యులు డాక్టర్ ఉమా మహేశ్వర్ రెడ్డితో కలిసి ఎంపీపీ సామ పద్మ ప్రారంభించారు. ఈ క్రికెట్ పోటీలలో దాదాపు 15 జట్లు పాల్గొన్నాయని ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ కమిటీ సభ్యులు తెలిపారు. మొదటగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. విజేతలకు నగదుతో పాటు బహుమతులు అందజేయనున్నారు. మొదటి జట్టు విజేతకు రూ.10 వేల రూపాయలు, ద్వితీయ స్థానంలో నిలిచే జట్టుకు రూ.5 వేలు అందజేస్తామని అన్నారు. అదేవిధంగా ఈ నెల 8న రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరంలో యువకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు భూమేశ్వర్ రెడ్డి, సామ వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్, ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ కమిటీ సభ్యులు కె.గంగాధర్, టి.సాయన్న, గద్దల గంగారాం, అంజయ్య, పీడీ రాజ్ కుమార్, శ్రీనివాస్ గౌడ్, అజయ్, నవీన్, ముస్కు శ్రీను, గోపి రాము తదితరులు పాల్గొన్నారు.

అమ్మ ఆదర్శ పాఠశాల పనులు పరిశీలన


పనులను పరిశీలిస్తున్న డీఈవో

నవతెలంగాణ-మోపాల్

బోర్గం(పి) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల పనులను జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గా ప్రసాద్ బుధవారం పరిశీలించారు. పాఠశాలలో జరుగుతున్న పనులు మైనర్ రిపేర్స్, మంచినీటి మరమ్మతులు, టాయ్ లెట్స్ రిపేర్లు, ఎలక్ట్రిసిటీ పనులను ప్రధానోపాధ్యాయులు శంకర్, పంచాయతీరాజ్ ఏఈ స్రవంతి డీఈఓకు వివరించారు. పనులు జరుగుతున్న తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మరో వారం రోజుల్లో పనులు పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ప్రధానోపాధ్యాయులు శంకర్ తెలిపారు. ఈ కార్యమంలో చిల్క సాయిలు, చామకూర అనిల్ రెడ్డి మరియు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1 ప్రిలిమినరీ ఎగ్జామ్ పై అవగాహన

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ ప్రభుత్వ పబ్లిక్ సర్వీస్ కమిషన్ జూన్ 09 న గ్రూప్-1 ప్రిలిమినరీ ఎగ్జామినేషన్ కు సంబంధించిన నిర్వహణపై జీజీ కళాశాలలో అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. నిజామాబాద్ జిల్లాలో పరీక్షా కేంద్రాల్లో చీఫ్ సూపరింటెంట్, అబ్జర్వర్, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు బుధవారం గిరిరాజ్ కళాశాల ఆడిటోరియంలో గ్రూప్ - 1 ప్రిలిమినరీ ఎగ్జామ్స్ రీజనల్ కోఆర్డినేటర్, గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామ్ మోహన్ రెడ్డి సూచనలు చేశారు. నిజామాబాద్ జిల్లా అడిషనల్ డిసిపి శంకర్ కూడా ఈ అవగాహన సమావేశానికి విచ్చేసి పరీక్షా నిర్వహణకు సంబంధించి పలు సూచనలను చేసి, పకడ్బందీగా

పరీక్షను నిర్వహించాలని సూచనలు చేశారు.. అనంతరం రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ పి.రాం మోహన్ రెడ్డి చీఫ్ సూపరింటెంట్స్, అబ్జర్వర్స్, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్స్ లకు పరీక్ష నిర్వహణ అంశాలను వివరించారు. ఈ కార్యక్రములో చీఫ్ సూపరింటెంట్స్, అబ్జర్వర్స్, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్స్‌కు బయోమెట్రిక్‌లో అటెండెన్స్ ఏవిధంగా తీసుకోవాలా ఇన్విజిలేటర్లకు సంబంధిత టీంకు ట్రెనింగ్ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు.


మాట్లాడుతున్న అడిషనల్ డీసీపీ


పాల్గొన్న అధికారులు

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ - బాల్కొండ

మండల పరిధిలోని కిసాన్ నగర్ గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల 2005-2006 సంవత్సర పదవ తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం బుధవారం ఘనంగా నిర్వహించారు. పూర్వ ఉపాధ్యాయ బృందం విద్యార్థులు దాదాపు 20 వసంతాల తర్వాత అందరినీ కలవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులు తమ మనోగతం చెప్పి ఉపన్యా సాలు ఇచ్చారు. విద్యార్థి దశ జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులను శాలువా, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. అనంతరం సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ ఉపాధ్యాయులు వినోద్ రావు, నరేష్, ప్రశాంత్, రవికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

బస్సు రిపేర్.. నర్సులు రిటర్న్


మధ్యలోనే తిరిగి హాస్టల్‌కు వెళ్తున్న నర్సింగ్ విద్యార్థులు, ఆగిపోయిన బస్సు

నవతెలంగాణ-మాక్లూర్

బస్సు మార్గ మధ్యలో రిపేర్ కావడంతో ట్రెనింగ్‌కు వెళ్ళవలసిన జేఎన్ఎంలు మధ్యలో నుంచే నర్సింగ్ హాస్టల్‌కు రిటర్న్ అయ్యారు. బుధవారం ఉదయం మండల కేంద్రంలోని నర్సింగ్ పాఠశాల జేఎన్ఎం విద్యార్థులు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో శిక్షణ పొందుటకు బస్సులో వెళ్తున్నారు. దాస్‌నగర్ సమీపంలో బస్సు సాంకేతిక లోపం వల్ల నిలిచిపోయింది. దానిని రిపేర్ చేసేందుకు సిబ్బంది వచ్చి సమయం పడుతుందని చెప్పగా నర్సింగ్ పాఠశాల హాస్టల్ కు వెనుదిరిగారు. ఉదయం 8 గంటల వరకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్ళాలి. సమయం మించితే లోపలకి రానివ్వరని, అందుకే హాస్టల్ కు వెళుతున్నట్లు తెలిపారు. కిలో మీటర్ మేర కాలి నడకన వెళ్లి ఆటో ఎక్కారు.

ఉరి వేసుకుని వృద్ధుని ఆత్మహత్య

నవతెలంగాణ-భీంగల్

మండలంలోని పురానిపేట గ్రామానికి చెందిన వృద్ధుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్ఐ హరిబాబు వివరాల ప్రకారం.. మల్లెల నరసయ్య(76) కొన్ని రోజులుగా మతిస్థిమితం లేక బుధవారం గ్రామంలోని చెట్టుకు ఉరేసుకున్నాడు. మృతుని భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఘటనా స్థలానికి చేరుకొని పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ తెలిపారు.

కూలీల దండు

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని పెద్దఎడ్గి గ్రామంలో ఉపాధి పనులు చేసేందుకు గానూ కూలీలు పెద్దసంఖ్యలో పనికి తరలివెళ్లారు. వందలాది మంది కూలీలు ఉపాధి పనులకు వెళ్తున్న విషయాన్ని తెలుసుకున్న ఎంపిడివో శ్రీనివాస్ పెద్దఎడ్గిలో క్షేత్రస్థాయి సందర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాబ్ కార్డు ఉన్న వారందరూ ఉపాధి పని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొలతల ప్రకారం పనిచేసిన వారికి పూర్తి కూలీ అందిస్తామని వివరించారు. కార్యక్రమంలో ఎంపిడివో శ్రీనివాస్, జీపీ కార్యదర్శి పమేష్ చారీ, ఎఫ్ఏ సుభాష్, ఉపాధిహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.


పనులను వెళ్తున్న కూలీలు

రేణుక ఎల్లమ్మ ఆలయ హుండీ లెక్కింపు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ హుండీని బుధవారం లెక్కించినట్టు గౌడ సంఘం ప్రతినిధులు తెలిపారు. రూ.12,820 ఆదాయం వచ్చినట్టు పేర్కొన్నారు.




పిట్లం: ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ఉపాధి కూలీలు


బోధన్‌లో...


జుక్కల్: మొక్కను నాటుతున్న ఎంపీడీవో


రెంజల్‌లో...

పర్యావరణాన్ని కాపాడాలి

- విరివిగా మొక్కలు నాటాలి
- సూచించిన అధికారులు
- ప్రపంచ పర్యావరణ దినోత్సవం
- పలుచోట్ల మొక్కలు నాటిన ఆఫీసర్లు

నవతెలంగాణ-విలేకరుల బృందం

పిట్లం : కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని మండల ఉపాధి హామీ ఏపీఓ శివకుమార్ అన్నారు. బుధవారం మండలంలోని ఖంబపూర్ గ్రామంలో సిఆర్‌డి, ఎన్జీవోల ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ వాతావరణంలో కలుగుతున్న మార్పులు, నేల, నీరు, గాలి, కాలుష్యాలను తగ్గించుటకు కృషి చేయాలన్నారు. ప్లాస్టిక్, టైర్స్ లాంటి వస్తువులు కాల్చకూడదని ఆయన సూచించారు. అనంతరం గ్రామంలోని పెరుమల్ల కుంట వద్ద 50 మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో టీఏ తుకారాం, ఎఫ్ఏ కెశయ్య, సిఆర్‌డి సంస్థ ప్రతినిధులు జైలొసింగ్, శిల్ప, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం..

బోధన్ : బోధన్ పట్టణంలోని పదో వార్డులో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని సిడిపిఓ జానకి అన్నారు. అలాగే పర్యావరణ రహితంగా ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ వస్తువులను నిషేధించి పర్యావరణాన్ని రక్షించాలని కోరారు. ప్లాస్టిక్ కంటే సహజమైన పర్యావరణకు అనుకూలంగా ఉత్పత్తులను ఉపయోగించడం మంచిదని అన్నారు. ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను సగానికి పైన తగ్గించడం రానున్న కాలానికి అనుకూలంగా విత్తనాలు నాటించడంపై అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్ రాధిక, అంగన్వాడీ టీచర్స్ అర్చనా, సరోజ, చిన్నారుల తల్లులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం..

జుక్కల్ : ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని బస్వాపూర్, పెద్దఎడ్గి గ్రామాలను జుక్కల్ ఎంపిడివో శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా జాతీయ ఉపాధిహామీ పనులను పరిశీలించారు. బస్వాపూర్ అమృత్ సరోవర్ వద్ద గ్రామస్తులతో కలిసి ఎంపిడివో శ్రీనివాస్ మొక్కలను నాటారు. ప్రతి ఒక్కరూ చెట్లను కాపాడుకోవాలని, పర్యావరణం సమతుల్యంగా ఉంటనే మానవ జాతికి మనుగడ ఉంటుందని ఆయన అన్నారు. ప్రపంచంలో ప్లాస్టిక్ వాడకం ఎక్కువైనందున పర్యావరణానికి ముప్పు వాటిల్లుతుందని చెప్పారు. ప్లాస్టిక్ వాడొద్దని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దఎడ్గి ఎఫ్ఏ అస్పత్‌వార్ సుభాష్, జీపీ కార్యదర్శి రమ్‌చారీ, ఉపాధిహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

రెంజల్ : మండలంలోని సాటాపూర్ చెరువు కట్టపైన ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమానికి ఎంపీడీవో హెచ్.శ్రీనివాస్ శ్రీకారం చుట్టారు. ఉపాధి హామీ కూలీలతో కలిసి చెరువు కట్ట మరమ్మతులు చేపట్టడంతో పాటు మొక్కలు నాటే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని ఉపాధి హామీ అధికారులకు ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రమణ, సాంకేతిక సహాయకులు దేవిసింగ్, క్షేత్ర సహాయకులు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

అమృత్ సరోవర్ ట్యాంక్‌వద్ద ప్రతిజ్ఞ


ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, ఉపాధి కూలీలు

నవతెలంగాణ-రెంజల్

ప్రభుత్వం చెరువులను పునరుద్ధరించాలన్న తలంపుతో అమృత్ సరోవర్ కింద రెంజల్ మండలంలోని సాటాపూర్, దూపల్లి చెరువులను గుర్తించినట్టు ఎంపీడీవో హెచ్ శ్రీనివాస్ తెలిపారు. చెరువు పట్టును పెంచడంతో పాటు నీరు నిలువ ఉండేలా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా అమృత్ సరోవర్ కింద ఎంపికైన చెరువు వద్ద స్థానిక అధికారులు, ఉపాధి కూలీలు ప్రతిజ్ఞ చేశారు. చెరువు కట్ట పరమ్మతులతో పాటు మొక్కలు నాటాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రమణ, ఈసీ శరత్‌చంద్ర, సాంకేతిక సహాయకులు దేవిసింగ్, క్షేత్ర సహాయకులు, గ్రామపంచాయతీ సిబ్బంది, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

'అమ్మ ఆదర్శ పాఠశాల'ల పనులు 10 లోపు పూర్తవ్వాలి

- ఎంపీడీవో గంగాధర్


మాట్లాడుతున్న ఎంపీడీవో గంగాధర్

నవతెలంగాణ-నిజాంసాగర్

'అమ్మ ఆదర్శ పాఠశాల'ల పనులు 10వ తేదీలోపు పూర్తవ్వాలని ఎంపీడీవో గంగాధర్ అన్నారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీవో అధ్యక్షతన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో తాగునీరు కలుషితం కాకుండా చూడాలని ఆయన పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. అదేవిధంగా అమ్మ ఆదర్శ పాఠశాలలను జూన్ 10 లోపు అన్ని పనులు పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఉపాధి హామీ పనులపై జూన్ 7 నుండి సోషల్ ఆడిట్ ఉన్నందున పూర్తి రిపోర్ట్ తయారు చేయాల్సిందిగా ఆయన కార్యదర్శులకు ఆదేశించారు. అదేవిధంగా రైతులు తమ భూముల్లో భూగర్భజలాలు పెంచుకునే విధంగా రైతులకు ఫామ్ ఫండ్ గురించి వివరించాలని ఆసక్తి ఉన్న రైతులకు ఫామ్ ఫాండ్ ఈజీఎస్ నుంచి ఏర్పాటు చేయించాలని ఆయన తెలిపారు. అదేవిధంగా ఫిష్ పాండ్ గురించి కూడా రైతులకు అవగాహన కల్పించి, ఎవరైనా రైతులు ఏర్పాటు చేసుకోవాలని ఆసక్తి ఉన్నవారు తమ సొంత భూమిలో చేపల పెంపకం కోసం ముందుకు వస్తే వారికి ఈజీఎస్ నిధుల నుండి 8 మీటర్ల పొడవు 8 మీటర్ల వెడల్పు, 2 మీటర్ల లోతుతో ఫిష్ ఫాంట్ ఏర్పాటు చేసుకుని ఉపాధి పొందవచ్చునని రైతులకు అవగాహన కల్పించాలని ఆయన పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి యాదగిరి, ఏపీవో శ్రీనివాస్ వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఏకగ్రీవంగా గ్రామ అధ్యక్షుని ఎన్నిక


అధ్యక్షున్ని సన్మానిస్తున్న పలువురు

నవతెలంగాణ-నిజాంసాగర్

మహ్మద్‌నగర్ మండలంలోని హసన్‌పల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షునిగా నిఖిల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు మండలాధ్యక్షులు రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నిఖిల్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అధ్యక్ష పదవిని ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని భవిష్యత్తులో పార్టీ బలోపేతం కోసం మరింత కృషి చేస్తానని ఆయన తెలిపారు. యూత్ అధ్యక్షులు మల్లయ్య గారి ఆకాష్, గ్రామ సీనియర్ నాయకులు హరిన్, మంగలి రాములు, గుల నారాయణ పాల్గొన్నారు.

సురేష్ షెట్కార్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-భిక్కనూర్

పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ నుండి పోటీ చేసి భారీ మెజార్టీతో గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీని మండల నాయకులు శాలువాతో సన్మానించారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కృషి చేసిన ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు సురేష్ షెట్కార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు చంద్రకాంత్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, ఎంపీపీ గాల్‌రెడ్డి, డిసిసిబి డైరెక్టర్లు కృష్ణగౌడ్, సిద్ధ రాములు, సీనియర్ నాయకులు లింబాద్రి, మైపాల్‌రెడ్డి, రాజు, దయాకర్ రెడ్డి, యువజన నాయకులు వెంకటేష్, సాయి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో కూరగాయల సాగు చేపట్టాలి

- క్లస్టర్ సూపర్‌వైజర్ వినోద

నవతెలంగాణ-జుక్కల్

పోషణ అభియాన్‌లో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సూచనల అనుసారం అంగన్ కేంద్రాలలో ఆరోగ్యకరమైన వెజిటేబుల్ పెంపకం చేపట్టాలని క్లస్టర్ సూపర్ వైజర్ వినోద అన్నారు. బుధవారం సూపర్‌వైజర్ వినోద మాట్లాడుతూ.. ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్ 5న నిర్వహిస్తామన్నారు. పర్యావరణం కోసం ప్రపంచ అంతర్జాతీయ దినోత్సవం థీమ్ పునరుద్ధరణ, ఎడారీకరణ, కరువు, స్థితిస్థాపక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. సీడ్‌బాల్స్ తయారీ, కంపోస్ట్ తయారీ, పర్యవరణం మండలాలలో కాపాడుతామని ప్రతిజ్ఞ చేయాలని కార్యచరణ చేశామని తెలిపారు. కేమ్రాజ్‌కల్లాలీ తాండాలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలోని ఖాళీ స్థలంలో కూరగాయల పెంపకం చేపట్టాలని టీచర్ రాధాను ఆదేశించారు. స్వయంగా కూరగాయలు పండించడం వలన రసాయన ఎరువులు వాడకుండా సేంద్రీయ ఎరువులు వాడాలని, అవసరం అనుకుంటే స్థానిక వ్యవసాయాధికారుల సూచనలు తీసుకోవాలని తెలిపారు. తాజా కూరగాయల పెంపకంతో ఖర్చులు తగ్గించుకొని నాణ్యమైన కూరగాయలతో వంటలు వండి అంగన్‌వాడీ కేంద్రానికి వచ్చే పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు అందజేయడం వలన మంచి పోషక విలువలు కలిగిన రసాయనాలు కలవకుండా అందించవచ్చని పేర్కొన్నారు. అదేవిధంగా కూరగాయలకు సంబంధించిన విత్తనాలను కేంద్రం నిర్వహకురాలు రాధాకు అందించారు. పిల్లలకు అందిస్తున్న పోషక ఆహారం, బాలమృతం పంపిణీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోషక విలువలు తక్కువగా ఉన్న గుర్తించిన పిల్లలకు ప్రత్యేకంగా పోషక ఆహారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ వినోద తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న క్లస్టర్ సూపర్‌వైజర్ వినోద

భగీరథ కుళాయిలపై ఇంటింటి సర్వే చేపట్టాలి

- ఎంపీడీవో హెచ్ శ్రీనివాస్

నవతెలంగాణ-రెంజల్

మిషన్ భగీరథ కుళాయిలపై ఇంటింటి సర్వే చేపట్టాలని ఎంపీడీవో హెచ్ శ్రీనివాస్ అన్నారు. మిషన్ భగీరథ పథకం కింద ఏర్పాటు చేసిన కుళాయిలు పనిచేస్తున్నాయా లేదా అనే అంశంపై గ్రామ కార్యదర్శులతో ప్రత్యేక సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ కార్యదర్శులు వివిధ శాఖల సిబ్బందితో కలిసి రోజుకు ఒక్కొక్కరు 25 కులాయిలకు సంబంధించిన వివరాలను సేకరించాలని ఆయన కార్యదర్శులకు సూచించారు. ఒక కుటుంబం కులాయిని పరిశీలించిన వారు తప్పకుండా ఇంటి యజమానితో ఫోటో సేకరించి యాప్‌లో డౌన్‌లోడ్ చేయాల్సి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ గౌస్ ఉద్దీన్, గ్రామ కార్యదర్శులు రాజేందర్ రావు, రాఘవేందర్ గౌడ్, జి.శ్రీకాంత్, సతీష్ చంద్ర, నవీన్, సునీల్ యాదవ్, రాజు, గౌతమి, శివకృష్ణ, సాయిలు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీడీవో హెచ్.శ్రీనివాస్

డాటా కాజేస్తూ.. సైబర్ నేరాలు

- ఓటీపీతో సహా ఇతర వివరాలేవీ ఎవరికీ చెప్పొద్దు
- ఏఎస్ఐ రాములు


సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్న ఏఎస్ఐ

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

డాటా కాజేస్తూ.. సైబర్ మోసగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారని ప్రజలు అప్రమత్తంగా ఉంటూ.. ఓటీపీతో సహా ఇతర వివరాలేవీ ఎవరికీ చెప్పొద్దని ఏఎస్ఐ రాములు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద ఏఎస్ఐ రాములు పోలీస్ సిబ్బందితో మండల, పరిసర ప్రాంత గ్రామ ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్‌ఫోన్లు, ఇంటర్నెట్ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరాల సంఖ్య పెరుగుతోందన్నారు. మహిళలు, పిల్లలే లక్ష్యంగా సైబర్ నేరాలకు పాల్పడుతూ వివిధ రకాల వేధింపులకు గురిచేస్తున్నారని వివరించారు. ఆన్లైన్లో ఎన్నో రకాల యాప్‌ల ద్వారా వివిధ షాపింగ్‌లు, ఉద్యోగాలు, లావాదేవీలు తదితర అవసరాల నిమిత్తం విరివిగా ఆన్‌లైన్ సేవలను వినయోగించడం పెరిగిందన్నారు. దీన్ని ఆసరా చేసుకొని సైబర్ నేరస్థులు లోన్లు ఇస్తామని, తక్కువ ధరకు వస్తువులు, వాహనాలు ఇస్తామని చెప్పి డేటా సేకరించి బ్యాంకుల్లో ఉన్న నగదును కాజేసి తిరిగి వేధింపులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నేరాల బారిన పడకుండా పోలీస్‌శాఖ సైబర్ కాంగ్రెస్, ఉమెన్ సేఫ్టీ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందన్నారు. విద్యా వ్యవస్థల్లో ఆన్లైన్ భద్రత కల్పించడంతో పాటు సైబర్ నేరాలను నియంత్రించేందుకు అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. సైబర్ నేరాలు నియంత్రించడంలో ఉపాధ్యాయులు తమవంతు బాధ్యత తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ సాయిశివ, హోంగార్డ్ సంజీవరెడ్డి స్థానికులు పాల్గొన్నారు.

సురేష్ షెట్కార్‌ను అభినందించిన సీఎం

- జహీరాబాద్ ఎంపీగా గెలువడవంతో ఘన సన్మానం

నవతెలంగాణ-విలేకరుల బృందం

మద్నూర్ : జహీరాబాద్ ఎంపీగా గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. ఎంపీగా గెలిచిన అనంతరం సురేష్ షెట్కార్ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్‌తో కలిసి మర్యాదపూర్వకంగా సీఎంను కలిశారు. ఈ కార్యక్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహ, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు, జహీరాబాద్ నియోజకవర్గం ఇంచార్జి ఏ చంద్రశేఖర్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి రాకేష్ షెట్కార్, పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపి సురేష్ శెట్కార్‌ను సన్మానించిన జుక్కల్ ప్రజాప్రతినిధులు..

జుక్కల్ : జహీరాబాద్ పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన సురేష్ షెట్కార్‌ను జుక్కల్ కాంగ్రెస్ మండల నాయకులు బుధవారం కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జుక్కల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అస్పత్‌వార్ వినోద్, మాజీ ఎంపిపి లక్ష్మణ్‌పటేల్, నాయకుడు బొంపెలి రాజుల్ సేట్ గెలుపునకు కృషిచేసినందుకు ఎంపి సురేష్ శెట్కార్ వారిని అభినందించారు. రాబోయే రోజులలో ప్రజలకు ఇచ్చిన హమీలను తప్పక నెరవేర్చుతానని, అందరి సహకారంతో మంచి మెజార్టీ ఇచ్చి తనను పార్లమెంట్‌కు పంపిస్తున్నందుకు రుణం తీర్చుకుంటానని ఎంపి సురేష్ శెట్కార్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జుక్కల్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ సురేష్ షెట్కార్‌కు శుభాకాంక్షలు..

వర్ని : జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్‌ను వర్ని మండల కిసాన్ ఖేత్ అధ్యక్షులు శనిగరం కిసాన్ ఎంపీని మర్యాద పూర్వకంగా కలిసి గెలుపొందిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

సురేష్ షెట్కార్ గెలిచినందుకు ప్రత్యేక పూజలు..

పెద్దకొడప్‌గల్ : జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి సురేష్ శెట్కార్ గెలిచినందుకు మండలంలోని కాటేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గ్రామంలోని దస్తగీర్ దర్గావద్దకు వెళ్లి టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మల్లప్ప పటేల్ మాట్లాడుతూ.. కాటెపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి 313 మెజార్టీ వచ్చిందని తెలిపారు. మండలంలో కాటేపల్లి నుంచి అధిక మెజార్టీ ఇచ్చి ప్రథమ స్థానంలో నిలిచామని తెలిపారు. ఈ మెజార్టీ రావడానికి కష్టపడిన నాయకులకు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎంపీ సురేష్ శెట్కార్, ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావ్ సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేసుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మొహిద్దిన్ పటేల్, మొగులాగౌడ్, రాములు దేశాయ్, హన్మాండ్లు, రాంచందర్, హాజీ, రసూల్ పటేల్, శంకర్, షఫీ పటేల్, క్రాంతి, అశోక్, రవి తదితరులు పాల్గొన్నారు.


మద్నూర్: ఎంపీగా గెలిచిన సురేష్‌షెట్కార్‌ను సన్మానించిన సీఎం


జుక్కల్‌లో...


వర్నిలో...


పెద్దకొడప్‌గల్‌లో...

పగలే వెలుగుతున్న విద్యుత్ దీపాలు..

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని తిరుమల కాలనీలో బుధవారం శ్మశాన వాటిక వైపు వెళ్లే మార్గంలో కొన్ని విద్యుత్ స్తంభాల లైట్లు ఉదయం 11 గంటలకు కూడా వెలుగుతున్నాయి. ఈ మార్గంలో నిన్న రాత్రి విద్యుత్ దీపాలు వెలగలేదని స్థానికులు తెలిపారు. మంగళవారం రాత్రి సమయంలో సరిగ్గా వెలగని విద్యుత్ దీపాలు ఉదయం సమయంలో వెలిగాయి. ఇలా విద్యుత్ వృధా చేయడం ఏమిటని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు.



నీట్‌లో మెరిసిన భీంగల్ విద్యార్థిని

నవతెలంగాణ-భీంగల్



పట్టణ కేంద్రానికి చెందిన హీనా సాహెర్ నీట్ ప్రవేశ పరీక్షలో ప్రతిభ చాటింది. పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ బైపిసి చదివిన విద్యార్థి నీట్ ఎంట్రెన్స్‌లో 676 ర్యాంక్ సాధించిన హీనసాహెర్ ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలో 1000 మార్కులకు గాను 965 మార్కులను సాధించిదని ప్రిన్సిపాల్ డాక్టర్ అబ్బ చిరంజీవి సంతోషాన్ని వ్యక్తం చేశారు. మెడికల్ విద్యలో అర్హతను సాధించి కళాశాలకు మంచి పేరును అందించడమే కాకుండా ఎంతోమంది విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచిందని అన్నారు. ప్రభుత్వ కళాశాలలు కూడా ప్రయివేటు కళాశాలకు దీటుగా విద్యను అందించడంలో ఏమాత్రం తీసిపోకుండాఉన్నాయని అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సీట్లను సాధిస్తామని ప్రిన్సిపల్ తెలిపారు

మూడు ట్రాన్స్ ఫార్మర్ల బదలాయింపు

లైన్‌మెన్ కృషితో..

నవతెలంగాణ-డిచ్‌పల్లి



ఇందల్‌వాయి మండల కేంద్రంలోని తిర్మన్‌పల్లి గ్రామంలో విద్యుత్ అధిక బరువుతో పలుమార్లు ఇబ్బందులు పడుతున్నారనే విషయమై తిర్మన్ పల్లి లైన్ మేన్ కపిల్ ప్రత్యేక కృషితో గ్రామంలో ముడు ట్రాన్స్‌ఫార్మర్లను తొలగించి వాటి స్థానంలో 25 కెవి కలిగిన ట్రాన్స్‌ఫార్మర్లను బుధవారం అమర్చి నట్లు తెలిపారు. గతంలో గ్రామంలో విద్యుత్ సమస్య వల్ల పలుమార్లు అధిక లోడ్‌తో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారనే విషయమై డిచ్‌పల్లి ఏడి శ్రీనివాస్ రావు, డిఈ ఆపరేషన్ ఉత్తమ్ జాడే, ఏఈ పండరి నాథ్‌ల దృష్టికి తిర్మన్‌పల్లి టిజీ ఎన్పిడిసిఎల్ లైన్‌మెన్ కపిల్ తీసుకెళ్లారు. గ్రామంలో మొత్తం 15 కె.వి ట్రాన్స్‌ఫార్మర్‌లో 14 ఉండగా మూడు ట్రాన్స్‌ఫార్మర్లపై అధిక లోడు ఉండడంతో గ్రామస్తులు ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఉన్నతాధికారులకు వివరించారు. వెంటనే 25 కే.విల మూడు ట్రాన్స్‌ఫార్మర్లను లైన్మెన్ తీసుకుని వచ్చి 15 కె.వి కలిగి ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను తొలగించి నూతనంగా తీసుకుని వచ్చిన వాటిని బిగించారు. గ్రామంలో లోవోల్టేజ్ అధిక లోడు సమస్య తీరిందని లైన్ మెన్ కపిల్ ప్రత్యేక కృషితోనే ఇది సాధ్యమైందని పలువురు పేర్కొన్నారు.

బీఆర్ఎస్, బిజెపి ఒక్కటై కాంగ్రెస్ పార్టీని ఓడించారు



మాట్లాడుతున్న మండలాధ్యక్షులు సర్పారెడ్డి

నవతెలంగాణ-(వేల్పూర్)ఆర్మూర్

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ,బిఆర్ఎస్ పార్టీలు ఏకమై కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టి.జీవన్ రెడ్డిని ఓడించారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సారెడ్డి ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ప్రతి గ్రామంలో జీవన్ రెడ్డికి ప్రజలు అందించిన ఆదరణను చూసి ఓర్వలేని బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు రెండు ఒకటికి కావడం వల్ల బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఓట్లు బీజేపీ పార్టీ అభ్యర్థికి గంప గుత్తగా వేశారని వారు ఆరోపించారు. మంగళవారం నిర్వహించిన ఓట్ల లెక్కింపులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఓటమి పాలు అయినప్పటికీ నైతిక విజయం మాత్రం కాంగ్రెస్ పార్టీదని వారు వ్యాఖ్యానించారు.వేల్పూరు మండలంలో కాంగ్రెస్ అభ్యర్థి విజయానికి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో రాజేందర్, రాజేశ్వర్, నరేందర్, నర్సయ్య, రమణ, చరణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగులు, నోట్‌బుక్స్ పంపిణీ



బ్యాగ్స్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

వాసవి జనతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత స్కూల్ బ్యాగులు, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. శ్రద్ధానంద్ గంజ్ ఉమామహేశ్వర కల్యాణ మండపంలో వాసవి జనతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత స్కూల్ బాగ్స్, పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఇందూర్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొని, పేద ఆర్యవైశ్య విద్యార్థులకు నర్సరీ, నుండి డిగ్రీ విద్యార్థులకు వారి స్టాండర్డ్ (తరగతి) ప్రకారం పుస్తకాలతో పాటు 130 స్కూల్ బ్యాగ్‌లను విరాళంగా అందించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య నాందేవ్ వాడ సంఘం అధ్యక్షుడు లఖిశెట్టి శ్రీనివాస్ గుప్తా, రిటైర్డ్ గెజిటెడ్ ఉపాధ్యాయుడు సింధూర మాణిక్యం గుప్త, గూడెపు సాయిప్రసాద్, మాటూరి లక్ష్మణ్,బచ్చు సాయి కృష్ణ, నంగునూరి నితిన్ కుమార్, కాపర్తి భారత్. ఆర్యవైశ్యులు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

రాంపల్లిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని రాంపల్లి గ్రామంలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని సెంట్రీ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్ సంస్థ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. సిఆర్‌డి ఈడబ్ల్యూ ప్రతినిధి స్వామి మాట్లాడుతూ గ్రామంలో ప్లాస్టిక్ కాలుష్యాన్ని పూర్తిగా నివారించి. పర్యావరణ అనుకూల పద్ధతులను పాటించడంవల్ల పర్యావరణాన్ని సంరక్షించాలన్నారు. రైతులు అందరూ రసాయనిక ఎరువులు వాడకం తగ్గించాలని అలాగే సేంద్రియ ఎరువులు వాడాలన్నారు. అనంతరం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ లవన్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో అడవుల విస్తీర్ణం మరింతగా పెంచాలని దీని ద్వారా వాయు కాలుష్యం నివరించవచ్చాన్నారు. ప్రతిఒక్కరు 5 మొక్కలు నాటాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి విట్టల్, సీఆర్‌డి సంస్థ ప్రదినిధులు స్వామి, రాజు, సాయికుమార్, గ్రామ రైతులు రాజు, సాయిలు, కిసాన్, బాలయ్య గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

సర్కారు బడులు బలోపేతం అయ్యేనా?

- నేటి నుంచి 19వరకు బడిబాట
- ఎంఈవోల కొరత
- 601 ఉపాధ్యాయుల ఖాళీలు



నవతెలంగాణ-ఆర్మూర్

ఈనెల 12వ తేదీ నుండి పాఠశాలలు పున: ప్రారంభం కానున్న నేపథ్యంలో నేటి నుంచి బడిబాట కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో అంగన్వాడి కేంద్రాల్లో ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలను గుర్తించి సమీప ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం బడి ఈడు పిల్లలు, బాలలు, బాల కార్మికులు, బడి బయట పిల్లలను గుర్తించి స్కూళ్లలో చేర్పించేందుకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేసుకొని పిల్లలను పాఠశాలల్లో చేర్పించేందుకు విద్యాశాఖ కృషి చేస్తుంది. సామూహిక అక్షరాభ్యాసం, బాలిక విద్య, ప్రాముఖ్యత తెలియజేస్తూ చదువుకు దూరమైన పిల్లలను పాఠశాలలకు తీసుకురావడమే లక్ష్యంగా బడిబాట కార్యక్రమాన్ని ప్రభుత్వం తలపెట్టింది.

ప్రైవేటుకు దీటుగా...

ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా రూపుదిద్దు కుంటున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు పనిచేస్తున్నప్పటికీ పలుచోట్ల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు లేకపోవడంతో తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేర్పించడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. దీనికి విరుగుడుగా ప్రభుత్వ పాఠశాలలను సైతం ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలకు పూనుకుంది. గత ప్రభుత్వం మన ఊరు మనబడి పేరుతో పలు పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను కల్పించారు. నూతన రాష్ట్ర ప్రభుత్వం సైతం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ద్వారా మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు చేపట్టింది. గత సంవత్సరంన్నర క్రితం మన ఊరు మనబడిలో భాగంగా జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీటి వసతి, తరగతి గదుల మరమ్మత్తులు టాయిలెట్ల మరమ్మత్తులు విద్యుత్ సదిపాయం మైనర్ రిపేర్ వంటి పనులను నామినేషన్ పద్ధతుల ద్వారా చేపట్టారు. మేజర్ పనులకు అదనపు గదుల నిర్మాణానికి సైతం టెండర్ ప్రతిపాదికన కేటాయించారు.

నేటినుండి బడిబాట...

నిజామాబాద్ జిల్లాలో మొత్తం 1195 పాఠశాలలు ఉన్నాయి. ఈ స్కూళ్లలో అడ్మిషన్లు పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించ తలపెట్టింది. ప్రభుత్వ పాఠశాలలతో పాటు బాలికల విద్యలో కీలక భూమిక పోషిస్తున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల నుండి పదవ తరగతి నుండి ఉత్తమ ఫలితాలు సాధించాయి. జిల్లా వ్యాప్తంగా మొత్తం 25 కేజీబీవీలు ఉండగా గత రెండు సంవత్సరాల నుండి ఉత్తమ ఫలితాలు సాధిస్తూ వచ్చాయి. ఉపాధ్యాయుల కొరత, అధికారుల కొరత, గత విద్య సంవత్సరం ఉపాధ్యాయులను సర్దుబాటు చేసి విద్యా సంవత్సరాన్ని నెట్టుకొచ్చిన విద్యాశాఖ ఈ విద్యా సంవత్సరం మాత్రం ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయాల్సిన పరిస్థితి ఉంది .జిల్లా విద్యాశాఖ అధికారుల తాజా లెక్కల ప్రకారం జిల్లాలో 601 ఉపాధ్యాయ ఖాళీలు ఉన్నాయి. కాగా ఇటీవల ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేస్తామని ప్రకటించి టెట్ పరీక్షను నిర్వహించి డిఎస్సీ నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. జిల్లాలో 135 స్కూల్ అసిస్టెంట్ పోస్టులు, 434 ఎస్జీటి పోస్టులు, 23 లాంగ్వేజి పండిట్, తొమ్మిది పి ఈ టి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కరోనా కారణంగా 2019 ...20 విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యావాలంటీర్లను ప్రభుత్వం కొనసాగించటం లేదు.

బడిబాటపై ప్రభావం చూపనున్న అధికారుల కొరత

నేటి నుంచి ప్రారంభం కానున్న బడిబాట కార్యక్రమంపై ఉపాధ్యాయుల కొరత తో పాటు మండల విద్యాశాఖ అధికారుల కొరత ఎక్కువగా ఉంది. ఒక్కో మండల విద్యాధికారి మూడు నుండి నాలుగు మండలాల బాధ్యతలను నిర్వర్తించాల్సి ఉండగా కొన్ని చోట్ల ఏడు మండలాలకు ఇన్చార్జిగా పనిచేస్తున్నారు.. జిల్లాలోని 789 ప్రాథమిక పాఠశాలలు, 137 ప్రాథమికోన్నత పాఠశాలలు, 269 ఉన్నత పాఠశాలలు ఉండగా 487 మంది ఉపాధ్యాయులు ఉన్నారు. విద్యాశాఖకు వెన్నుముకగా భావించే మండల విద్యా శాఖ అధికారుల పోస్టులు ఖాళీ తీవ్ర ఇబ్బందికరంగా మారింది. 29 మండలాలకు 9 మంది ఎంఈఓలు మాత్రమే ఉన్నారు. కాగా ఎంఈఓ పోస్టులు ఖాళీగా ఉండడంతో నేటి నుంచి జరిగే బడిబాట, అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా పాఠశాలల్లో కొనసాగుతున్న పనులపై పర్యవేక్షణ లేకుండా పోయిందని విమర్శలు వెల్లువెత్తు తున్నాయి. పనులు నత్తనడకన కొనసాగు తుండగా జిల్లా విద్యాశాఖ అధికారి ఒక్కరే పనులను పర్యవేక్షించాల్సి వస్తుంది.

నాణ్యమైన విద్యను అందిస్తున్నాం..



ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తున్నాం. విద్యతో పాటు విజ్ఞానాన్ని, మంచి ప్రవర్తనను, సంస్కారాన్ని అందిస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారు ఎందరో ఉన్నత స్థాయికి ఎదిగారె,

కోకిల నాగరాజు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, అంకాపూర్.

ఇథనాల్ ఫ్యాక్టరీలు పెట్టుకొని

షుగర్ ఫ్యాక్టరీ ఎందుకు తెరువలే?

- **ఎంపీ ధర్మపురి అరవింద్**

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ఎన్నికల్లో డబ్బులు పంచితే ఏమి వస్తుందని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డిని ఎద్దేవా చేశారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి స్వంతగా ఇథనాల్ ఫ్యాక్టరీలు పెట్టు కుంటాడు కానీ బోధన్ షుగర్ ఫ్యాక్టరీ ని మాత్రం తెరిపించేందుకు ఎందుకు కృషి చేయలేదని ప్రశ్నించారు. నాపై నమ్మకం ఉంచి ఎన్నికల్లో మరోసారి ఎంపీగా ఆశీర్వదించిన నిజామాబాద్ పార్లమెంట్ ప్రజలు నమ్మకాన్ని నిలబెట్టుకుంటా అని ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. దమ్ముంటే అభివృద్ధిలో పోటీ పడుదామని కాంగ్రెస్ వాళ్లకు ఎంపీ ధర్మపురి అరవింద సవాల్ విసిరారు. కాంగ్రెస్ వాళ్లకు స్వలాభం తప్ప ప్రజా సంక్షేమం పట్టదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో భారీ మెజార్టీ ఇచ్చి గెలిపించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ క్షణం నుంచి ప్రజలకు సేవ చేయడానికి సిద్ధమయ్యానని అన్నారు. బుధవారం బీజేపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీ ధర్మపురి అరవింద్ మాట్లాడుతూ... ప్రధాని మోదీ నాయకత్వాన్ని అన్ని వర్గాల ప్రజలు బలపరిచారని చెప్పారు. ముఖ్యంగా గ్రామాలు బిజెపికి బలంగా నిలబడ్డారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి చెప్పుకోదగ్గ ఓట్లు ఏమీ రాలేవని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలు మోసపూరిత హామీలను ప్రజలు నమ్మలేదని, బీజేపి నిరంతరం ప్రజల కోసం పనిచేస్తుందని అన్నారు. ఇప్పటివరకు ప్రజలకు ఉపయోగపడే ఒక్క పనైనా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేశారా.. అని ప్రశ్నించారు. ఎన్నికల్లో బోధన్ ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు అందుబాటులో ఉండకుండా పదేపదే అధికారులను బెదిరించడం తప్ప... అభివృద్ధి శూన్యమని ఆరోపించారు. నియోజకవర్గంలో పర్యటించకుండా హైదరాబాద్‌కే పరిమితం అవుతే ప్రజా సమస్యలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. ప్రజలకు ఉపయోగపడే పనులు చేయాలే తప్ప... ఎన్నికల్లో డబ్బులు పంచితే ఏమి వస్తుందని ఎద్దేవా చేశారు. బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి స్వంతగా ఇథనాల్ ఫ్యాక్టరీలు పెట్టు కుంటాడు కానీ బోధన్ షుగర్ ఫ్యాక్టరీ ని మాత్రం తెరిపించేందుకు ఎందుకు కృషి చేయలేదని ప్రశ్నించారు. వయసు పైబడితే రాజీనామా చేయాలి.. కానీ ప్రజా సంక్షేమాన్ని విస్మరించడం ఏమిటని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డిని బలి చేసిందని, ఆపార్టీకి అభ్యర్థి దొరక్క ఆయనను నిజామాబాద్ నుండి పోటీలో దింపిందని అన్నారు. మోడీ ప్రభుత్వం లో రైతులు మేలు జరిగింది అని అందుకే ప్రజలు మోడీ నాయకత్వాన్ని బలపరిచారని తెలిపారు. నిజామాబాద్ నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కృషి చేస్తానని ఎంపీ ధర్మపురి అరవింద్ ఈ సందర్భంగా తెలిపారు. ఎంపీగా గెలిచి మొదటిసారిగా జిల్లా పార్టీ కార్యాలయం వచ్చినందుకు కార్యకర్తలు, నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. గజమాలతో సత్కరించి ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, రాష్ట్ర కార్యదర్శి పల్లే గంగారెడ్డి, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీ అర్వింద్

డబుల్ బెడ్ రూంవద్ద డ్రైనేజీ సమస్య పరిష్కారం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి మండలంలోని ఇందల్ వాయి గ్రామంలో డబుల్ బెడ్ రూంలవద్ద ఎన్నో సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నామని, వేంటనే సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ గత బుధవారం డబుల్ బెడ్ రూం లాబ్దిదారులు ఆందోళన నిర్వహించిన విషయం విదితమే.. దానిలో భాగంగానే గ్రామ అభివృద్ధి కమిటీ, ఎంపిటిసి మారంపల్లి సుధాకర్, పంచాయతీ కార్యదర్శి భరత్ తదితరులతో కలిసి డబుల్ బెడ్ రూమ్ పక్కనే ఉన్న వ్యవసాయ భూమి యజమానితో బుధవారం సమావేశం ఏర్పాటు చేసి డ్రైనేజీ సమస్యను పరిష్కరించినట్లు వారు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూమ్‌ల పక్కనే ఉన్న వ్యవసాయ భూ యజమాని డ్రైనేజీ నీరు బయటకు వెళ్లకుండా అడ్డుకున్నాడని, ఈ విషయంపై గ్రామస్తులు సమావేశాన్ని ఏర్పాటు చేసి భూ యజమాని కుమ్మరి నడిపి గంగారంతో చ ర్చించామన్నారు. డబుల్ బెడ్ రూమ్‌ల నుండి కింది కాల్వ వరకు డ్రైనేజీకి సరిపడా భూమి ఇవ్వడానికి ఒప్పందం కుదిరించినట్లు తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ లో నుండి వ్యవసాయ పంట పొలం వరకు ట్రాక్టర్ వెళ్లడానికి ఒప్పందం జరిగినట్లు వారు వివరించారు. భూ యజమాని, గ్రామాభివృద్ధి కమిటీ, ఎంపిటిసి, తాజా మాజీ సర్పంచ్,డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులతో జరిగిన ఈ సమావేశం సఫలి కృతం అయినట్లు తెలిపారు. ఇకమీదట లబ్దిదారులు భూ యజమాని కలిసి మెలిసి ఉండాలని గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, ఎంపీటీసీ మారంపల్లి సుధాకర్, తాజా మాజీ సర్పంచ్ పాశం సత్తెవ్వ నర్సింలు సూచించారు.



ఇందల్‌వాయిలోని డబుల్ బెండ్‌రూంలు

'నాకు ప్రాణ రక్షణ కల్పించండి'

- **సీపీ కార్యాలయంలో ఫిర్యాదు**

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నీరడి గంగాధర్ నుండి తనకు ప్రాణ రక్షణ కల్పించాలని నీరడి శ్రీనివాస్ బుధవారం కమిషన్ ఆఫ్ పోలీస్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ తండ్రి నీరడి నగరపు ఒడ్డెన్న మాక్లూర్ మండలం అమరావతి గ్రామ శివారులోని 2 ఎకరాల 17 గుంటల భూమి ఉండగా మా ఇద్దరు అన్నదమ్ములకు ఒక్కొక్కరికి ఎకరం 8 గుంటల భూమి వచ్చిందని, ఎవరి పేర్లతో వారికి రిజిస్ట్రేషన్ చేసుకున్నామని అన్నారు. నాకు వచ్చిన వాటా వ్యవసాయ భూమిలో నా ఖర్చులతో బోరు వేసుకున్నానని, అట్టి బోరుకు మా అన్న తాళం వేశాడని వాపోయాడు. పెద్దమనుషులకు చెప్పినప్పటికీ ఎవరికి విప్పుకుంటారో చెప్పుకో, ఏం చేసుకోసుకుంటాడో చేసుకొమ్మని పెద్దమనుషులకే సమాధానం చెప్పారని అన్నారు. పంట సాగు కోసం బోర్‌ని వేయటానికి వెళ్ళిన అసభ్యంగా తిట్టి నన్ను దారుణంగా కొట్టారని, చంపిస్తానని బెదిరిస్తున్నాడని తెలిపారు. నీరడి గంగాధర్ నుండి నాకు రక్షణ కల్పిస్తూ న్యాయం చేయాలని కోరారు.

నర్సింగ్ ఉద్యోగాలకు టామ్‌కామ్ ప్రత్యేక డ్రైవ్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్‌పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్‌కామ్), తెలంగాణ ప్రభుత్వంలోని కార్మిక ఉపాధి శిక్షణ, కర్మాగారాల శాఖ కింద రిజిస్టర్ రిక్రూట్మెంట్ ఏజెన్సీ, వివిధ దేశంలో నర్సుల కోసం విదేశీ ఉద్యోగ నియామకాలను సులభతరం చేయడానికి ప్రత్యేక డ్రైవ్‌ను నిర్వహిస్తోంది. జర్మనీ దేశాల వంటి అనేక అభివృద్ధి చెందిన దేశాలలో అర్హత కలిగిన నర్సులు, ఇతర ఆరోగ్య సంరక్షణ కార్మికులకు పెద్ద డిమాండ్ ఉంది. సురక్షితమైన, చట్టబద్ధమైన మార్గాల ద్వారా అర్హత కలిగిన అభ్యర్థులకు శిక్షణ, భాష నైపుణ్యాలను అందించడానికి, విదేశీ ఉద్యోగ నియామకాలను అందించడానికి టామ్‌కామ్ ఈ దేశాల్లోని ప్రభుత్వ ప్రైవేట్ నమోదిత ఏజెన్సీలతో భాగస్వామ్యం కలిగి ఉంది. ఈ సందర్భంలో టామ్‌కామ్ దేశంలోని నిర్దిష్ట నర్సింగ్ సంబంధిత ఉద్యోగ అవకాశాలు గురించి సమాచారాన్ని అందించడానికి తెలంగాణలోని వివిధ జిల్లాలోని నమోదు డ్రైవ్ కామ్ వర్క్‌షాపులను నిర్వహిస్తోందని నిజామాబాద్,జిల్లా ఉపాధి కల్పనా అధికారి సిరిమల్ల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు వెబ్సైట్ www.tomcom.telangana.gov.in సందర్శించాలని లేదా 9908830438, 8919047600, 7032379066 సంప్రదించాలని పేర్కొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

- **ఏవో మహేందర్ రెడ్డి**



విత్తన ప్యాకెట్లు పరిశీలిస్తున్న అధికారి

నవతెలంగాణ-బాల్కొండ

మండలంలోని విత్తన దుకాణాలను వ్యవసాయ శాఖ, పోలీస్, రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో బుధవారం సంయుక్తంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మహేందర్ రెడ్డి డీలర్లను ఆదేశిస్తూ రైతులకు నాణ్యమైన విత్తనాలను సరియైన సమయంలో అందించాలని తెలిపారు. ఎవరైనా నకిలీ విత్తనాలు రైతులకు విక్రయిస్తే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులకు విత్తనాలు అమ్మినప్పుడు సంబంధిత బిల్ రసీదును అందజేయాలని, డీలర్లు సంబంధిత స్టాక్ రిజిస్టర్ , బిల్ బుక్ లను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని ఆదేశించారు. లైసెన్సు పొందిన అధీకృత డీలర్ల ద్వారానే విత్తనాలు కొనుగోలు చేయాలని రైతులను కోరారు. గ్రామాల్లో వ్యవసాయ విస్తీర్ణాధికారులు నాణ్యమైన విత్తనాల ఎంపిక గురించి అవగాహన సమావేశాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ తనిఖీలో డిప్యూటీ తహశీల్దార్ వినోద్, ఏఎస్ఐ శంకర్ పాల్గొన్నారు.

చినుకు పడిందా.. కరెంట్ కట్



నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలో వర్షం వస్తే చాలు.. కరెంట్ పోతోంది. మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి, ఉత్నూర్, పద్మాజివాడి, సదాశివనగర్, మర్కల్ గ్రామాల్లో సబ్ స్టేషన్‌లు ఉన్నాయి. అయితే వర్షం వచ్చిన ప్రతీ సారి కరెంట్ పోతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. వర్షం తగ్గిపోయినా.. కరెంట్ వస్తూ పోతుందని అంటున్నారు. ఈ కరెంట్ సమస్యతో టీవీలు, ఫ్రిజులు, ఎలక్ట్రానిక్ వస్తువులు దగ్ధమవుతున్నాయని పలువురు తెలిపారు. విద్యుత్ అధికారులు స్పందించి కరెంట్ అంతరాయం లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

సాయిఆదర్శ మహిళ సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

నవతెలంగాణ-బోధన్

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని బుధవారం బోధన్ పట్టణంలోని సాయి ఆదర్శ యువతీ మహిళ మండలి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వచ్ఛభారత్ కార్యక్రమం, ఇంటింటికి నిమ్మ జామ, మామిడి మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళా మండలి అధ్యక్షురాలు పద్మశ్రీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్‌ని నిషేధించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమల, అక్షయ్, ఖాజాబీ, రణవీర్, అనీఫా, గీత, సైదవ, బాలమణి, ఎస్తేరి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధ్యక్షురాలు పద్మశ్రీ


దాచాల్సిన వారే.. దోచేశారు..

- ఐడీఎఫ్‌సీ బ్యాంకు ఉద్యోగుల మోసం
- ఖాతాదారుల నుంచి ఆన్‌లైన్ పేమెంట్ చేయించుకుని డబ్బు నొక్కేసిన వైనం
- పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

డబ్బులు దాచాల్సిన బ్యాంకు సిబ్బందే ఖాతాదారులకు మాయమాటలు చెప్పి ఆన్‌లైన్ పేమెంట్ చేయించుకుని ఖాతాదారుల డబ్బును నొక్కేశారు. ఈ ఘటన నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

వివరాలిలా ఉన్నాయి.. నిజామాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన విష్ణుప్రసాద్ అనే వ్యక్తి వినాయక్‌నగర్ ప్రాంతంలోని హెచ్‌పి పెట్రోల్ బంక్‌కు ఎదురుగా గల ఐడీఎఫ్‌సీ ప్రయివేటు బ్యాంకులో గత కొన్ని నెలల క్రితం ద్విచక్రవాహనం కోసం లోన్ తీసుకున్నాడు. తీసుకున్న లోన్‌ను సైతం కొన్ని నెలల నుంచి చెల్లిస్తున్నాడు. అయితే అదే బ్యాంకులో పనిచేస్తున్న ఉద్యోగి దత్తురెడ్డి 'నువ్వు పూర్తి లోను చెల్లిస్తే కొత్త లోన్‌కు అర్హత పొందుతావు. త్వరగా లోన్ చెల్లించు' అంటూ విష్ణుప్రసాద్‌ను నమ్మబలికించాడు. దీంతో విష్ణుప్రసాద్ తన వద్ద డబ్బులు లేకున్నా.. ఇతరుల వద్ద అప్పుచేసి మరీ ఐడీఎఫ్‌సీ బ్యాంకు సిబ్బంది అయిన జీవన్, హుస్సేన్ అనే వ్యక్తులకు ఆన్‌లైన్‌లో చెరో రూ.50వేల చొప్పున గత నెల 28న చెల్లించాడు. ఈ విషయమై విష్ణుప్రసాద్ బ్యాంకు బ్రాంచీకి వెళ్లాడు. విష్ణుప్రసాద్ పేమెంట్ చేసిన బ్యాంకు సిబ్బంది బ్యాంకులో లేకపోవడంతో వారికి ఫోన్ చేశాడు. అయినా వారు ఫోన్‌లో అందుబాటులోకి రాకపోవడంతో దీంతో మోసపోయినట్టు గుర్తించాడు. అలాగే మరో బాధితుడు శ్రీనివాస్ రూ.65,000 అదే బ్యాంకుకు చెందిన జీవన్ అనే వ్యక్తికి డబ్బులు చెల్లించాడు. డబ్బులు చెల్లించిన వాటికి రసీదు ఇవ్వాలని బ్యాంకుకు వెళ్తే.. అక్కడికి ఆ ఉద్యోగి రాకపోవడంతో కంగుతిన్నాడు. వారికి ఫోన్ చేసినా స్విచ్ ఆఫ్ రావడంతో బాధితుడు నివ్వెరపోయారు. వీరిద్దరూ మోసపోయినట్టు గుర్తించి ఈ నెల 3న పోలీసులకు ఫిర్యాదు చేశాడు.



బాధితులు బ్యాంక్ ఉద్యోగులకు ఆన్‌లైన్ పేమెంట్ చేసిన దృశ్యాలు

ప్రతి గ్రామంలో రైతు కల్లాలు ఏర్పాటు చేస్తాం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-దోమకొండ

రైతులు ధాన్యం ఆరబోయడానికి గ్రామాలలో రైతుకల్లాలు నిర్మాణం చేపడతామని ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అన్నారు. బుధవారం దోమకొండ, బీబీపేట మండలంలోని ఆయా గ్రామాలలో రైతు కల్లాలు నిర్మాణంపై రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ.. గ్రామాలలో రైతులు పండించిన ధాన్యం ఆరబోయడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని, ధాన్యం రోడ్లపైన ఆరబోయడంతో వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో త్వరలోనే రైతు కల్లాలు నిర్మాణం పనులు ప్రారంభం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు భూపాల్‌రెడ్డి, రంజిత్‌గౌడ్, నాయకులు నరేందర్‌రెడ్డి, మనోజ్, రవీంద్రర్, యస్పాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోడలి హత్య కేసులో..

అత్తకు రెండు జీవిత కారాగార శిక్షలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

కోడలిని, కొడుకుతో కలిసి నగదు కట్నం కోసం హత్య చేసిన అత్త బానోత్ పద్మకు రెండు జీవిత కారాగార శిక్షలు విధిస్తూ నిజామాబాద్ సేషన్స్ జడ్జి సునీత కుంచాల బుధవారం తీర్పు వెలువరించారు. ప్రధాన ముద్దాయి అయిన బానోత్ రామ్ సింగ్ కోర్టు వాయిదాకు రాకపోవడంతో బెయిలుకు వీలులేని అరెస్ట్ వారెంట్ జారీ చేశారు. ముద్దాయి కోర్టుకు హాజరు అయిన తరువాత అతనికి శిక్షను ఖరారు చేయనున్నట్లు తీర్పులో పేర్కొన్నారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. నిజామాబాద్ జిల్లా నవిపేట్ మండలం శివ తాండ నివాసుడైన బానోత్ రామ్ సింగ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లా అర్ధవీడు మండలానికి చెందిన యెండల రాధ సికింద్రాబాద్‌లోని కళా మందిర్‌లో కలిసి పని చేసే వారు. ఇద్దరి మధ్య ప్రేమ కుదిరింది. ఇద్దరు నవీపేట్‌లోని శ్రీవెంకటేశ్వర మందిర్‌లో 30 జనవరి, 2020న వివాహం చేసుకున్నారు. రాధ తల్లిదండ్రులు బీదవారు కావడంతో ఎలాంటి కట్నకానుకలు పంపించలేదు. కొన్ని రోజులు బాగానే ఉన్నారు. లక్ష రూపాయల నగదు కట్నం, బంగారం తల్లిదండ్రుల నుండి తీసుకురావాలని రాధను రామ్ సింగ్, పద్మ మానసిక, శారీరక చిత్రహింసలకు గురిచేసేవారు. కరోనా లాక్‌డౌన్ మూలంగా ఉన్న పనిపోవడంతో ఆర్థికంగా బలంగా ఉంటుందని మరో పెళ్లికి చేసుకోవాలని, రాధను అడ్డంకిగా ఉన్న నేపథ్యంలో ఆమెను చంపి వేయాలని కుట్ర చేశారు. చుట్టాల ఇంటికి వెళ్ళివద్దామని నమ్మించి బైక్‌పై 24 ఎప్రిల్, 2020న మాక్లూర్ మండలంలోని రాంచంద్రపల్లి అటవీప్రాంతంలోని బాసంలొద్ది గుట్టపైకి వెళ్లి ఈ దారి గుండా చుట్టాల ఇంటికి వెళ్లే దారి ఉన్నదని నమ్మించి నడకదారిలో వెలుతుండగా వారి వెంట తెచ్చుకున్న పెట్రోల్, కిరోసిన్‌ను అత్త పద్మ వెనుక నుంచి రాధపై పోసింది. వెంటనే రామ్‌సింగ్ అగ్గిపుల్ల గీసి అమెపైన వేసి అగ్గిపెట్టారు. మంటలకు తాళలేక ఆమె చెట్ల మధ్యలో దాగుంది. గాయాలైన ఆమెను అత్త, భర్త బండ రాళ్లతో తలపైన కొట్టి గాయపరిచారు. కొన ఊపిరితో ఉన్న ఆమెను ఒక గుంతలో వేసి కర్రలు పోగుచేసి రాధపై వేసి నిప్పుపెట్టి హతమార్చారు. నాటి నిజామాబాద్ రూరల్ ఉత్తర సర్కిల్ పోలీస్ అధికారి శ్రీనాథ్‌రెడ్డి, నిజామాబాద్ అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ కుమార్ సమగ్ర నేర విచారణ జరిపి అభియోగ పత్రాన్ని కోర్టులో దాఖలు చేశారు. నేర న్యాయ విచారణలో భాగంగా ప్రత్యక్ష సాక్షుల వాంగ్మూలాలూ నమోదు చేసిన సేషన్స్ కోర్టు, ఇతర వస్తుగత సాక్ష్యాలు, ధృవీకరించుకున్న పత్రాలను పరిశీలించి ముద్దాయిలపై వరకట్న కారణ మరణము ప్రకారం జీవితఖైదు, కుట్ర కేసులో మరో జీవిత ఖైదు, సాక్షులను అదృశ్యం చేసిన నేరానికి ఏడు సంవత్సరాల కఠిన జైలు శిక్ష విధిస్తు సేషన్స్ జడ్జి సునీత తీర్పు చెప్పారు. ప్రధాన ముద్దాయి పైన కూడా పై నేరారోపణలు రుజువు అయినట్లు నిర్ధారించారు. పోలీసుల తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ రవిరాజ్ ప్రాసిక్యూషన్ నిర్వహించారు.



పై కప్పు కూల్చినా.. పూర్తికాని పనులు

నత్త నడకన పనులు

- ప్రారంభానికి కొన్ని రోజులే సమయం
- తాత్కాలికంగా మరమ్మతులు
- అమ్మ ఆదర్శ పాఠశాలలో అవస్థలు

నవతెలంగాణ-లింగంపేట్

పాఠశాలలు ప్రారంభానికి రోజులు దగ్గరపడుతున్నా.. అమ్మ ఆదర్శ పాఠశాలలో పనులు నత్తనడకన కొనసాగడంతో మరమ్మతు పనులు ముందుకు సాగడం లేదు. విద్యా సంవత్సరం సమీపిస్తున్న మరమ్మతులు చేపట్టడంలో జాప్యం చేయడంతో విద్యార్థులు సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అమ్మ ఆదర్శ పాఠశాలలో అడుగడుగునా అవస్థలు ఎదురవుతున్నాయి.

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 1000 పైగా ఉచ్చతర ఉన్నత ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. జిల్లాలో ప్రాథమిక పాఠశాలలు 710, ఉచ్చతర పాఠశాలలు 212, ఉన్నత పాఠశాలలు 322 ఉన్నాయి. లక్షకు పైగా విద్యార్థిని, విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాలల రూపకల్పన కోసం అమ్మ ఆదర్శ పాఠశాలలను తీర్చిదిద్దడానికి కార్పొరేట్ స్థాయిలో విద్యాబోధన చేపట్టడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కంకణం కట్టుకుంది. ఇందులో భాగంగానే ప్రతి పాఠశాలలో రానున్న విద్యా సంవత్సరానికి గానూ విద్యార్థిని, విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని అందుకోసం నిధులు మంజూరు చేసింది. నిధులతో పాఠశాలల్లో మూత్రశాలలో మరుగుదొడ్లు, విద్యుత్, కిచెన్‌షెడ్లు, తాగునీరు, తదితర పనులు చేపట్టడానికి మహిళా సంఘాలు విద్యా కమిటీ పాఠశాల ప్రధానోపాధ్యాయులను ఆదేశించింది. తరగతి గదులు తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టాలని ఆదేశించింది. ప్రభుత్వం లక్ష్యం బాగున్నప్పటికీ క్షేత్రస్థాయిలో మాత్రం పనులు ముందుకు సాగడం లేదు. పనులు చేపట్టిన నాసిరకం నాణ్యత లోపించిన పనులు చేపట్టడంతో వాటిని పర్యవేక్షించాల్సిన మహిళా సంఘం విద్య కమిటీ నామమాత్రంగా పర్యవేక్షిస్తున్నారు. ఇప్పటికే మరమ్మతుల కొరకు జిల్లా కలెక్టర్ నిధులు పాఠశాలలకు విడుదల చేశారు. పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. పాఠశాలలు మరో వారం రోజులలో ప్రారంభం కావడంతో మరమ్మతు పనులలో జాప్యం చేయడం వల్ల రానున్న విద్యా సంవత్సరం విద్యార్థులకు తిప్పలు తప్పేలా లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రారంభానికి కొన్ని రోజులే..

విద్యా సంవత్సరం మరో వారం రోజుల్లో ప్రారంభం కానుంది. ఇప్పటివరకు పనులు మాత్రం పూర్తి స్థాయిలో చేపట్టలేదు. నత్తనడకన కొనసాగుతున్నాయి. ఈ విద్యా సంవత్సరంలో విద్యార్థులకు కష్టాలు తప్పడం లేదు. ఇప్పటివరకు 500 పాఠశాలలో మరమ్మతులు నామమాత్రంగా చేపట్టారు. మరో 500 పాఠశాలలో పనులు చేయాల్సి ఉండగా పనులు నత్తనడకన కొనసాగుతున్నాయి.

అమ్మ ఆదర్శ పాఠశాలలో అవస్థలు..

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ తరహాలో విద్యాబోధన చేపట్టడానికి పాఠశాలలను మరమ్మతులు చేపట్టి విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడానికి లక్షల రూపాయల నిధులు మంజూరు చేసింది. వర్షాకాలం సమీపిస్తుండడంతో పాఠశాలలో మౌలిక వసతులు చేపట్టడంలో జాప్యం చేయడం వల్ల అమ్మ ఆదర్శ పాఠశాలల్లో అవస్థలు ఎదురవుతున్నాయి. లింగంపేట్ మండల కేంద్రంలోని బాలికల ప్రాథమిక ఉన్నత పాఠశాల శిథిలావస్థకు చేరింది.

వర్షాకాలం వస్తే అర్ధాంతరంగా పాఠశాలను మూసివేయాల్సిన పరిస్థితి నెలకొంది. పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో విద్యార్థులు విద్యా సంవత్సరం రాగానే భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల జిల్లా కలెక్టర్ మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో సమీపంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. అక్కడ నెలకొన్న పరిస్థితులను మహిళా సంఘాలు విద్యా కమిటీ సభ్యులను సంబంధిత ప్రధాన ఉపాధ్యాయులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకొని పై కప్పు స్లాబ్ తొలగించి సిమెంటు రేకులు వేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

పైన కప్పు కూల్చేసినా.. ఇప్పటివరకు పనులు పూర్తికాలేదు. అంతేకాకుండా పాఠశాలలో 230 మంది విద్యార్థులకు ఒకటే మూత్రశాల ఉంది. అదనంగా రెండు మూత్రశాలలో మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదు.



శిథిలావస్థకు చేరిన పాఠశాల భవనం

నిర్దేశించిన లక్ష్యం మేరకు వరి ధాన్యాన్ని సేకరించాలి

- జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ చంద్రమోహన్

నవతెలంగాణ-కామారెడ్డి

నిర్దేశించిన లక్ష్యం మేరకు వరి ధాన్యాన్ని సేకరించి 10 శాతం విరిగిన సన్న బియ్యం పంపిణీ చేయాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జిల్లా పౌరసరఫరాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. యాసంగి 2023-24 సీజన్‌లో సన్నరకం వరి ధాన్యం పొందిన మిల్లర్లతో ఆయన మాట్లాడారు. లక్ష్యాలు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. రైస్ మిల్లుల యజమానులు లక్ష్యాలను పూర్తి చేయకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా సివిల్ సప్లై అధికారి మల్లికార్జున బాబు, ఇన్చార్జి సివిల్ సప్లై మేనేజర్ నిత్యానందం, డిప్యూటీ తహసీల్దార్లు, రైస్‌మిల్ యజమానులు పాల్గొన్నారు.

విత్తనాలను కొనే రైతు వివరాలను నమోదు చేయాలి

- జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్



తనిఖీ చేస్తున్న వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

విత్తనాలను కొనుగోలు చేసే ప్రతి రైతు వివరాలను నమోదు చేయాలని, ఈ పాస్ మెషీన్ ద్వారానే ఎరువుల కొనుగోలు చేయాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజిద్ హుస్సేన్ అన్నారు. బుధవారం ఇందల్ వాయి మండల కేంద్రంలోని పలు ఎరువుల, పురుగు మందుల దుకాణాలను మండల ఇంచార్జీ వ్యవసాయ శాఖ అధికారి రాంబాబుతో కలిసి తనిఖీ చేశారు. ఆయా దుకాణాల్లో ఉన్న ఎరువుల నిల్వలను తనిఖీ చేసి ఆన్లైన్లో ఉన్న ఎరువుల నిల్వలు, గోదాములలో ఉన్న ఎరువుల నిల్వలు సమానంగా ఉన్నవా.. లేవా.. అనే దానిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పాస్ మెషిన్ ద్వారానే ఎరువుల కొనుగోలు చేయాలని సూచించారు. మండలంలోని యెల్లారెడ్డి పల్లి, నల్లవెల్లి సహకార సొసైటీల్లో కూడా ఎరువుల నిల్వలను తనిఖీ చేశారు. విత్తనాల నిల్వలను కొనుగులు వివరాలను తెలుసుకున్నారు. విత్తనాలను అమ్మే ప్రతి దుకాణం విత్తనాలను కొనే ప్రతి రైతు వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఎవరైన నకిలీ విత్తనాలను అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. రైతు కూడా విత్తనాలు కొనేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకొవలని, ఏలాంటి మోసపురిత మాటలను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఎప్పటికప్పుడు రిజిస్టర్ లో ఆన్లైన్లో నమోదు చేస్తూ ఉండాలని సూచించారు. ఆయన వెంట ఏఈవోలు శ్రీహరి, ప్రకాష్, సతీష్ సహకార సొసైటీ సిఈఓ తేజ గౌడ్, తోపాటు తదితరులు ఉన్నారు.